తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | సోమవారం 17 ఫిబ్రవరి 2025 | పేజీలు-18

# తెలంగాణ బాపు కేసీఆర్ పుట్టిన రోజు...!

## తెలంగాణ మలి ఉద్యమ దశ రూపశిల్పి..!

## ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమ సింహం..!

## ప్రజా జ్యోతి ప్రత్యేకం..!



**రామారెడ్డి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)**

తెలంగాణలోని అన్ని వర్గాలను ఉద్యమ బాటపట్టించడంలో కేసీఆర్ తనదైన శైలిలో తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని ఎంతో కసరత్తు చేశారు. అన్ని రంగాల అవసరాలను, దుస్థితిని అధ్యయనం చేశారు. అందుకు అనుగుణంగానే పోరాటాలలో పాల్గొంటూ వచ్చారు. 2003 లో జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర జీవో 610 కోసం చేపట్టిన ధర్నాలో కేసీఆర్ కు ఉద్యమకారులు మద్దతుగా నేను సైతం అంటూ ప్లకార్డులు పట్టుకుని అన్ని రకాల ఉద్యమ లతో ఉద్యమానికి ఊపిరి పోశారు.

**కేసీఆర్ ఉద్యమ బాట...!**

కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 14 ఏండ్ల పాటు ఉద్యమాన్ని అత్యంత శాంతియుత మార్గంలో విజయవంతంగా నడిపించిన యోధుడు తెలంగాణ ఉద్యమం కోసం సమాజంలోని అన్ని వర్గాలనూ ఒక్కతాటిపైకి తెచ్చిన అరుదైన ప్రతిభాశాలి, అనూహ్య పోరాట పంథాల రూపశిల్పి కల్వకుంట్ల తారక రామారావు,బహుముక ప్రజ్ఞ, నిరంతర అధ్యయనం,విస్తృత రాజకీయ ల పై అనుభవం కలబోసుకున్న అరుదైన జననేత కేసిఆర్, ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిన దశ ఉద్యమంలో మరుపురాని ఘట్టానికి ఊపిరి పోశారు. ఉద్యమంలోకి జన ప్రవాహం ఈ రెండింటిని ఒకేసారి సాధించే లక్ష్యంతో చేపట్టినదే రాజీవ్ రహదారి దిగ్బంధనం. ఉత్తర తెలంగాణకు గుండెకాయలాంటి రాష్ట్ర రహదారిని పోరాట వేదికగా ఎంచుకోవటంలోనే కేసీఆర్ తో పాటు తెలంగాణ ఉద్యమకారుల చాణక్యం దాగుంది. అంతర్రాష్ట్ర - మిగతా2లో

# పవిత్ర ఖురాన్ ప్రపంచానికి మార్గదర్శనం

## మాతృభాషణలో ఖురాన్ అనువాదాన్ని చదవాలి

## ఖురాన్ శాస్త్ర సాంకేతిక రంగాల భాండాగారం

## మౌలానా ఖాజా హఫీజ్ అల్లా అమీర్ శర్ఫి



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 16 ప్రజాజ్యోతి**

పవిత్ర ఖురాన్ ప్రపంచ మానవాళికి మార్గదర్శనం అని,శాస్త్ర సాంకేతిక రంగాల భాండాగారం ఖురాన్ అని జామే నిజామియ అరబి యూనివర్సిటీ మౌలానా హాజీ హఫీజ్ అల్ల అమీర్ షర్ఫి అన్నారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మదరసా "ఇస్లామియా ఫజల్-ఉల్-ఉలూమ్ పాఠశాల 30వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆధ్యాత్మిక బోధన చేశారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలకు సంబంధించిన సమగ్ర సమాచారం పవిత్ర ఖురాన్‌లో ఉందని, నేడు ప్రపంచంలోని శాస్త్రవేత్తలు ఖు రాన్ లో ఉన్న అంశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తూ విజయం సాధిస్తున్నారని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ తమ మాతృ భాషలలో అనువదించబడిన పవిత్ర ఖురాన్ ను విధిగా చదవాలని, భూమి మీద నివసించే ప్రతి ప్రాణి గురించి ఖురాన్ లో ఉందని సర్వ మానవాళికి అవసరమైన సమాచారంతోపాటు - మిగతా2లో

# అజ్గుల్ల్ మంజీరా నది నీ తెగ తోడేస్తున్నారు?

- ఇదేంటి అని ప్రశ్నించే గొంతుకను నొక్కేస్తున్నారు..
- ప్రభుత్వ సొమ్మును కాజేసుకుంటున్న దళారులు..?
- యదేచ్ఛగా ఇసుక సురులకు అడిగే వారే లేరు..!
- నిద్రమత్తులో కళ్ళు మూసుకున్న ఇరిగేషన్, మైనింగ్ శాఖ..?
- కొందరి రాజకీయ నాయకుల అండదడలు ఉన్నాయా..?
- ఇంత జరుగుతున్న మండల తాసిల్దార్ పట్టించుకోని వైనం..?
- నూతన జిల్లా పాలనధికారి స్పందించేనా..?
- ఇట్టి విషయంపై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం





# అజ్జుల్ల్ మంజీరా నది నీ తెగ తోడేస్తున్నారు......?

రామారెడ్డి ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి)

బిచ్కుంద మండలం లోని నాగమడుగు ఎత్తిపోతల పేరుతో ఇసుక దోపిడి..? పుల్కాల లో పర్మిషన్ అయితే అజ్జుల్లో డంపింగ్ చేస్తూ రోజుకు 10 టిప్పర్లల్లో చేరవేస్తున్నారు.పూర్తి వివరాలు ఇలా..! నాగమడుగు భారీ ఎత్తిపోతల పథకం కు రోజుకు 60 ట్రాక్టర్లకు పర్మిషన్ ఉన్నదని సమాచారం దానిని అదునుగా చేసుకొని టిప్పర్లల్లో అక్రమంగా చేరవేస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు అధికార యంత్రాంగం అంటూ ప్రజలు ఆరోపిస్తున్న ప్రజలు.

బిచ్కుంద (బీర్కూర్ మండలం అస్గుల్ ఇసుక క్వారీ ఆకతాయిలకు పెట్టింది పేరు, సంపాదించుకున్నోళ్లకు సంపాదించుకున్నంత..? ఇక్కడ అడిగేనాథుడు లేడు..? ఇదే ఇక్కడ సాగుతున్న ఇసుక మాఫియా, ప్రశ్నిస్తే ప్రశ్నించే గొంతుకను నొక్కేస్తున్నారు.? మితిమీరిన ఇసుక మాఫియా ఆగని ఆగడాలు, ఓవర్ లోడ్ తో వెళ్తున్న లారీలు, ట్రక్కులు, ఒకే పర్మిట్ పై వందల లారీల తో ఇసుక డంపింగ్.

ఉదయం ఒకచోట రాత్రి అయితే మరోచోట......?

సప్లై, ఒకే పర్మిట్ పై ఇతర రాష్ట్రాలు దాటుతున్న ఇసుక, ఇందులో భాగంగానే హైదరాబాద్ కేంద్రంగా సప్లై చేస్తున్నట్టు సమాచారం. అసలు ఈ క్వారీని నడిపిస్తుంది ఎవరు..? పరిమితులు ఇచ్చింది ఎవరు?ఎలాంటి పరిమితులతో ఆ క్వారీకి అనుమతులు ఇచ్చారు...? ఎలాంటి ఆంక్షలతో ఆ క్వారీని ఇరిగేషన్ మైనింగ్ శాఖ ఏ జీవో ప్రకారం, మంజూరు చేయడం జరిగింది. ఆ క్వారీలో ఎన్ని క్యూబిక్ మీటర్ల లోతుతో ఇసుకను తీసుకోవచ్చు అనే సమాధానం ఏ అధికారి చెప్పడం లేదు..? అనుమతులు ఏ విధంగా ఇవ్వడం జరిగింది. అయితే అలాంటి పరిమితుల ప్రకారమే కొనసాగుతున్నాయా? లేదా అని ఒక్కసారిగా ఇరిగేషన్ మైనింగ్ డిపార్ట్మెంట్ వారికి సంబంధించిన శాఖలు ఒకసారి కూడా ప్రెస్ మీట్ లు పెట్టడం లేదు, ప్రభుత్వానికి నివేదిక అందించిన దాఖలాలు ఉన్నాయా..? ఉంటే చూపించాలని పలువురు కోరుతున్నారు..?

**ఎన్ని మీటర్లు తీయాలి, తీసిన క్యూబిక్ మీటర్ విలువెంత..?**

వాస్తవానికి క్యూబిక్ మీటర్ ఇసుకకు ఎంత రేటు , ఈ దళారులు అమ్ముతున్న రేటెంత, ఒక్కొక్క దళారికి వందల లారీలు, ఒక్కరోజు క్వారీ నడిపిస్తారు. అది కూడా రాత్రి సమయంలో మరో రోజు క్వారీ మూసేస్తారు. ఇందులో జరిగే మతాలాబు ఏంటి..? ఈ క్వారీ ఎవరికి లీజుకి ఇచ్చారు. వారు ఎలాంటి పరిమితులకు లోబడి ఇసుకను తీసుకోవాల్సి ఉంటుంది.

నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వానికి గండి కొడుతున్న ఇసుక మాఫియా..? నియమని బంధనలు పక్కనపెట్టి వారికి నచ్చినట్టుగా వందల మీటర్లు, జెసిపి సహాయంతో ఇష్టం వచ్చినంత లోతుగా ఇసుకను తీయడం లారీలలో డంపింగ్ చేయడం తెల్లారితే జంపింగ్ చేయడం పరిపాటిగా మారింది. వీరిపై చర్యలు తీసుకునే నాదులే లేరా..? లేక వారికి భయమా? ఇంత జరుగుతున్న పట్టించుకోవడం లేదు ఎందుకు సంకేతం..?

ప్రభుత్వ అధికారులతో పాటు పోలీసులు చర్యలు తీసుకోరా..?

ప్రభుత్వ సొమ్మును లూటీ చేస్తున్న అధికార యంత్రాంగం నిద్రమత్తులో ఉందా..? ప్రభుత్వ అధికారులతో పాటు స్థానికంగా ఉండే పోలీసులు కూడా చర్యలు తీసుకోకపోవడం పై సర్వత్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.? అంతేగాక సంబంధిత అధికారులు వారి భద్రత కోసం పోలీస్ సిబ్బందిని వాడుకొని పోలీస్ పహారా సహాయంతో వారికి ఇచ్చిన అనుమతుల ప్రకారం చట్టబద్ధంగా ఇసుకను తీసుకువెళ్లే విధంగా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని విమర్శలు తలెత్తుతున్నాయి.

మంజీరా ఏరులై పారేవరకు ఇదే తతంగం...?

ముఖ్యంగా నిజాంసాగర్ కాల్వ ద్వారా నీటిని వదిలేంత వరకు ఈ ఇసుక బకాసురులు యదేచ్ఛగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సొమ్ము చేసుకోవడం పరిపాటి. వీరి వెనుక ఎవరి హస్తం ఉంది..? స్థానిక ఎమ్మెల్యే కూడా నోరు మెదపడం లేదా..? అధికార పార్టీ నాయకులు అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇంత జరుగుతున్న పట్టించుకోకపోవడంపై కారణం ఏమిటి..? ఎక్కడో ఒకచోట చిన్న విషయాన్ని జరిగితే వైరల్ గా చేసే సోషల్ మీడియా కూడా ఇంత పెద్ద మొత్తంలో జరుగుతున్న భారీ పెద్ద మాఫియా మోసాన్ని ఎందుకు వైరల్ చేయలేకపోతున్నారు. అధికారులను ఎందుకు నిలదీయలేకపోతున్నారు.

**సొమ్మొకడిది సోకొకడిదా...?**

ప్రభుత్వ ఆదాయం అంటే అందరిదీ కదా? మరి వారికే స్పెషల్ గా వారికి అప్ప చెప్పడంలో మతలబ్ ఏమిటి..? ఈ ఇసుక సురుల పై జిల్లా నూతన పాలన అధికారి జిల్లా మ్యాజిస్ట్రేట్, కలెక్టర్ స్పందించి సరైన నిర్ణయం తీసుకొని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వారి నడిపించాలని మేధావి వర్గం భావిస్తోంది. అంతేగాక ఇక స్థానిక ప్రజల విషయానికొస్తే..!

పాడవుతున్న రోడ్లు, దుమ్ము ధూళితో వ్యవసాయ పంటలు చెడిపోతున్నాయి. కలుషితమైన వాతావరణం ఏర్పడటం. దీనికి తోడు ప్రజలకు దుమ్ముతో కూడిన ఆరోగ్య సమస్యలు, ముఖ్యంగా ఆకతాయి ఇసుక ఏజెంట్లు, డబ్బులను చెల్లించే విధానం ఈ వీడియోలో వైరల్ అయిన విధానం పూర్తిగా సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది.ఇంత జరుగుతున్న పట్టించుకోని ఇరిగేషన్, మైనింగ్ శాఖ, ఇప్పటికైనా ప్రభుత్వ పాలన అధికారి స్పందించాల్సిన అవసరం ఉంది అని మేధావి యువత, భావితర వర్గం భావిస్తోంది.

మంజీరా ని పూర్తిగా వదలడం లేదు..?

పట్టించుకునే నాధుడే లేడు? జోరుగా ఇసుక దందా

జిల్లాలోని మంజీరా నదిలో ఎప్పటికీ వారిదే పై చేయి అంతా మా ఇష్టం ఏం చేసుకుంటారో చేసుకోండి..? వారికి అధికార అండదండలు ఉన్నాయా లేవా..? అధికారుల తేల్చాలి అంటున్న స్థానికులు..? ఇసుక క్వారీల నుంచి తవ్వకాలు జరిపింది. ఇటీవల కాలంలో గత మాజీ కలెక్టర్ క్వారీల్లో తవ్వకాలను నిలిపివేశారు. అని ప్రకటన..? అంత మట్టికే, నిలిపివేశారు. అయితే ఇసుక కాంట్రాక్టర్‌లు, ఇసుకాసురులు ఈ క్వారీల నుంచి ఇసుక అక్రమ రవాణా చేపడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.? అవి వాస్తవం కాదా..? నిజాన్ని నిర్భయంగా నిరసిస్తే బెదిరింపులకు పాల్పడుతున్న అక్రమ ఇసుక యాజమాన్యం..!

భారీ భారీ యంత్రాల సహాయంతో తవ్వకాలు..!

బిచ్కుంద, బీర్కూర్ మంజీరాలోని క్వారీల నుంచి జేసీబీతో తవ్వకాలు జరుపుతున్న దృశ్యాలు అనేకం,అభివృద్ధి పనుల పేరిట ఇసుక దందా గతంలో డబుల్‌బెడ్‌రూం పనులకని ప్రైవేట్‌కు తరలిస్తున్న ఇసుక కాంట్రాక్టర్లు ఇదే అదునుగా మళ్లీ ప్రారంభించిన తతంగం

మంజీరా నుంచి రాత్రుల్లో గుట్టుగా ఇసుక రవాణా బిచ్కుంద, బీర్కూర్ క్వారీల నుంచి తరలింపు క్వారీలను మూసివేసినప్పటికీ ఆగని ఇసుక తవ్వకాలు ఒకరోజు మూసివేత మరో రోజు రాత్రి తవ్వకాలు వీటిని అరికట్టేది ఎలా..? అధికారులకే అంతుచిక్కని వైనం..? మంజీరా ఒడ్డున బారీగా డంప్ చేస్తున్న ఇసుకాసురులు స్థానిక నేతలు, అధికారుల అండదండలతో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నట్టు స్థానికేతరుల సమాచారం.? పట్టించుకోని ఉన్నతాధికారులు.జిల్లాలోని మంజీరా నదిలో గత కరోనా కాలం నుండి గాడి తప్పింది రెండేళ్లుగా ఇసుక క్వారీల నుంచి తవ్వకాలు జరుపుతూనే ఉంది. ఇటీవల గత ఏడాది కాలంలో కలెక్టర్ క్వారీల్లో తవ్వకాలను నిలిపివేశారు. అని సమాచారం. అయితే ఇసుక కాంట్రాక్టర్‌లు, ఇసుకాసురులు ఈ క్వారీల నుంచి ప్రస్తుతం ఇసుక అక్రమ రవాణా చేపడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అభివృద్ధి పనులు, గతంలో నిర్మించే డబుల్‌బెడ్ రూంల నిర్మాణం పేరిట మంజీరాలోని ఇసుక క్వారీల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇసుక లారీలకు, డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు ఇసుకను తరలిస్తున్నామంటూ స్టిక్కర్లు పెట్టి ప్రైవేట్‌కు అమ్ముతూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు.? పగలు రాత్రులు అని తేడా లేకుండా ఏకంగా ప్రభుత్వ ఇసుక క్వారీల నుంచే వందల లారీల తో ఇసుకను ప్రైవేట్‌కు తరలిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారుల అండ దండలతో నే ఇసుకాసురులు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.? ప్రభుత్వ ఇసుక క్వారీల నుంచి పెద్ద ఎత్తున ఇసుకను అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నప్పటికీ జిల్లా అధికార యంత్రాంగం స్పందించని వైనం ఉన్నతాధికారులు మామూలుగానే తీసుకోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది.

**భవిష్యత్తులో మంజీరాను గుర్తుపట్టగలమా...?**

జిల్లాలో నిజాంసాగర్, పిట్లం, బిచ్కుంద, బాన్సువాడ, బీర్కూర్ మండలాల మీదుగా మంజీరా నది ఉంది. ఈ మంజీరా నదిలో చాలానే ఇసుక క్వారీలు ఉండేవి. గతంలో ఈ క్వారీల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న ఆరోపణలతో కలెక్టర్ తవ్వకాలను నిలిపివేశారు. కేవలం ప్రభుత్వ పథకాల నిర్మాణాలకు మాత్రమే ఇసుక తవ్వకాలు అనుమతినిస్తున్నారు. ఇసుక క్వారీలలోని ఆరు పాయింట్లలోంచి కేవలం ఒక ఇసుక పాయింట్ నుంచి మాత్రమే ప్రభుత్వ పనులకు ఇసుకను తీసుకువెళ్లాలని అధికారులు అనుమతి అప్పట్లో ఇచ్చారు. బిచ్కుంద, బీర్కూర్‌ల ఇసుక క్వారీల తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఇదే అదునుగా భావిస్తున్న ఇసుక మాఫియా, స్థానిక చోటామోటా గల్లీ లీడర్ నుంచి మొదలుకొని ఢిల్లీ లీడర్ వరకు నాయకులు ఇసుకను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అనడం సందేహం లేదు? అధికారుల అండదండలతో కాంట్రాక్టర్ల ముసుగులో మంజీరాను తోడేస్తూ రాత్రులకు రాత్రులే టిప్పర్‌లను, ఇసుకను జిల్లా సరిహద్దులను దాటించేస్తూ జోరుగా దందాను కొనసాగిస్తున్నట్లు సమాచారం?ఇలా మంజీరా నది నుంచే కాకుండా బీబీపేట్ మండలంలోని తుజాల్‌పూర్‌లో కూడెల్లి వాగులోనూ ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి.

అభివృద్ధి పనులంటూ పక్కదారి పట్టిస్తున్నారు..?

మంజీరా నది ఇసుకకు హైదరాబాద్ మహా నగరంతో పాటు మహారాష్ట్ర, కర్నాటకలో మంచి డిమాండ్ ఉంటుంది. మంజీరా నది సరిహద్దు ప్రాంతాలైనా హైదరాబాద్, మహారాష్ట్ర, కర్ణాటకలకు ఇసుకాసురులకు సులువుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. జిల్లాలోని మంజీరానదిలో బిచ్కుంద, బీర్కూర్ క్వారీల నుంచి అభివృద్ధి పనుల కోసం ప్రస్తుతం ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయి. డబుల్ బెడ్‌రూం, రహదారుల, ఇతర సీసీ రోడ్ల నిర్మాణ పనులు, పంచాయతీరాజ్ భవనాలతో పాటు మరుగుదొడ్ల నిర్మాణాల కోసం స్థానికంగా రెవెన్యూ అధికారులు ఇసుకను తవ్వుకునేందుకు మంజీరాలో అనుమతులు ఇస్తున్నారు. దీంతో బాన్సువాడ, బీర్కూర్, నస్రుల్లాబాద్, బిచ్కుంద, పిట్లం తదితర మండలాల్లోని స్థానికంగా ఉండే చోటమోట నాయకులు స్థానిక అధికారుల అండతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. బాన్సువాడలోని అధికార పార్టీకి చెందిన ఇద్దరు ముఖ్యనేతల పేర్లు చెప్పి ఇసుక మాఫియా మరింత రెచ్చిపోతున్నట్లు తెలుస్తోంది. డబుల్ బెడ్‌రూం, జాతీయ రహదారుల నిర్మాణానికి కాంట్రాక్టర్ల ముసుగులో కొందరు నాయకులు, ఇసుక వ్యాపారులు మంజీరా నది నుంచి నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్‌లను, లారీల ద్వారా లోడ్‌ల కొద్దీ ఇసుకను తరలిస్తున్నారు.

**అనుమతులు లేకుండానే ఇసుక డంప్‌లు..?**

కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి పట్టణాల్లో భవన నిర్మాణాలు చాలానే పెరిగాయి. అపార్ట్‌మెంట్‌ల,కు సప్లై చేస్తూ చాలానే దండుకోవడం మొదలుపెట్టారు.బారీ అంతస్తుల భవనాల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అని వదంతులు.,? మండల కేంద్రాల్లోనూ భవన నిర్మాణాలు బారీగానే జరుగుతున్నాయి. నిర్మాణానికి ప్రధానంగా కావాల్సింది ఇసుక. ఇసుకకు ప్రస్తుతం మార్కెట్‌లో చాలా డిమాండ్ ఉంటుంది. దీనిని అదునుగా తీసుకుంటున్న ఇసుక వ్యాపారులు జిల్లాలోని మంజీరా నది, పరివాహ ప్రాంతమైన వాగులతో పాటు ఇతర వాగుల నుంచే కాకుండా పక్క జిల్లాల నుంచి అక్రమంగా ఇసుకను తీసుకవస్తూ నింబధనలకు విరుద్ధంగా డంప్‌లు చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే పట్టణాలతో పాటు మండల కేంద్రాల్లోనూ ఇసుక డంప్‌లను వ్యాపారులు నిల్వ చేస్తున్నారు.బారీ కంటైనర్‌లు, లారీలు, టిప్పర్‌ల ద్వారా ఇసుకను పట్టణాలు, మండల కేంద్రాల నుంచి తరలిస్తుండటంతో ప్రధాన రహదారులు ధ్వంసం అవుతుండటమే కాకుండా ప్రమాదాలకు కారణమవుతున్నాయంటు స్థానిక ప్రజలు ఇసుక లారీలను అడ్డుకుంటున్నప్పటికీ వ్యాపారులు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టించుకోని అధికార యంత్రాంగం..?**

జిల్లాలో అక్రమంగా ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రధానంగా ప్రభుత్వ పథకాల పేరిట కాంట్రాక్టర్లు, ఇసుక వ్యాపారులు అక్రమంగా ఇసుకను జిల్లా సరిహద్దుల మీదుగా దాటిస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. మంజీరా నది నుంచి ప్రభుత్వ పథకాలకై ఇసుకను కాంట్రాక్టర్లు తీసుకవచ్చి పట్టణ, మండల కేంద్రాల్లో డంప్‌లు చేస్తున్నారు. రాత్రి సమయంలో ఆ డంప్‌లను ప్రభుత్వ పనులకు కాకుండా ఇసుకను హైదరాబాద్ లాంటి మహానగరాలకు తరలిస్తూ దందాను జోరుగా సాగిస్తున్నారు. ఇటీవల కాలంలో పిట్లం, బిచ్కుంద, బాన్సువాడ, కామారెడ్డి, ఎల్లారెడ్డి, భిక్కనూరు, దోమకొండ మండలాల్లో పోలీసుల తనిఖీల్లో ఇసుకలారీలను సీజ్ చేసిన సంఘటనలు చూస్తుంటే జిల్లా నుంచి అక్రమంగా ఇసుక ఎంత తరలిపోతుందో తెలుస్తోంది. రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు మరింత దృష్టి సారించి జిల్లా పాలన అధికారి అనుమతితో పోలీస్ పహార నియమ నిబంధనల అనుమతులతో ఇసుక లారీల వే బిల్లులను పర్యవేక్షిస్తూ, ఎక్కడికి వెళ్తున్నాయి ఎలా వెళు తున్నాయి. వాటి ఆధారాలు ఏమిటి , ఎలాంటి పరిమితులు ఉన్నాయి. అని పోలీస్ శాఖ సిబ్బందితో పర్యవేక్షణ జరిపితే ఇసుక అక్రమాసురుల ఆగడాలను అరికట్టే విధానం కొంతమేర అవకాశం ఉందని స్థానిక సమాచారం. చుట్టూ గ్రామీణ ప్రాంతాల వారు పొల్యూషన్ కారణంగా, రోడ్లు పాడవుతున్నాయని మొరపెట్టుకున్న వినని ఇసుక బకాసురులు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారి నీ కోరుతున్నట్టు సమాచారం.ప్రజాజ్యోతి కథనం మిగతా రేపటి సంచికలో నిజం దాగదు వార్త ఆగదు

# మెనూ పగడ్బందీగా అమలు చేయడం హర్షనీయం

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి )16 ఫిబ్రవరి,2025



జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో మెనూ పగడ్బందీగా అమలు చేయడం హర్షనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం మెదక్ మండలంలో రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నతెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా కలెక్టర్ వంటకొరకు వినియోగిస్తున్న కూరగాయలను, పప్పు దినుసులను పరిశీలించిన అనంతరం. విద్యార్థినీలతో మాట్లాడారు. భోజనం రుచికరంగా ఉంటున్నదా, మెనూ ప్రకారం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల్లో మెనూ సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు. విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో పాఠశాలలను తనిఖీ చేసినప్పుడు విద్యార్థినీ విద్యార్థుల సామర్థ్యాలు ప్రశ్నలతో సమాధానాలు రాబట్టగా విద్యా నైపుణ్యాలు మెరుగు పడుతున్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. సమయానికి ఆహారం, నిద్ర అవసరమని అప్పుడే ఆరోగ్యంగా ఉంటామన్నారు. తద్వారా విద్యపై ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సాంఘిక సంక్షేమగురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు సంబంధించి సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం..

**– మండుటెండల్లో హల్దీ వాగులో గోదావరి జలాలను పరిచిన ఘనత కేసీఆర్ ది కదా..!!**

**– తెలంగాణలో పాడి పంటలతో సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ ది కదా..!!**

**– స్థానిక ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలి.**

**– బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోదండ కృష్ణ గౌడ్.**

మెదక్ జిల్లా వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ప్రతినిధి. ఫిబ్రవరి 16.

కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కోదండ కృష్ణ గౌడ్ అన్నారు. ఆదివారం వెల్దుర్తి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మోసపురిత వాగ్దానాలు ఇచ్చారని, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో మోసపోయి అనేక కష్టాలు పడుతునామన్నారు.. 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో, 15 సంవత్సరాల టీడీపీ పాలనలో వేలాది మంది రైతులను పొట్టన పెట్టుకున్నారని, వ్యవసాయకరెంట్ బిల్లు కట్టకపోతే ట్రాన్స్ఫార్మర్లు బిల్ కట్టేవరకు బందు పెట్టిందని, రైతు మరణిస్తే ఆకుటుంబం వీధిలో పడ్డది నిజమే కదా ఆయన ప్రభుత్వం నుప్రశ్నించారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే కెసిఆర్ హయాంలో హల్ది వాగుపైన 14 చెక్ డ్యాములు నిర్మించి రైతులు సాగుచేసిన పంట పొలాలకు నీరు అందించిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు. 10 సంవత్సరాల క్రితం వెల్దుర్తి లో ఒకే ఒక సబ్ స్టేషన్ ఉండేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రామాయిపల్లి, ఉప్పులింగపూర్, దామరంచ, అందుగులపల్లి గ్రామాలలో విద్యుత్ సబ్స్టేషన్లను నిర్మించారని ఆయనకు చేశారు, రైతుల పంట పెట్టుబడి సహాయం, అందుబాటులో ఎరువులు, రుణమాఫీ, రైతు మరణిస్తే తక్షణమే రైతుభీమా పథకం కింద రూ. 5 లక్షలు, వృద్ధులకు రూ. 2016, వికలాంగులకు రూ. 3016, నిరుపేద ఆడబిడ్డల పెళ్లిలు చేయాలంటే భారం కావద్దని ఉద్దేశంతో కేసిఆర్ కల్యాణలక్ష్మి పథకం ఏర్పాటుచేసి రూ. 1లక్ష 16వేల రూపాయలు, 13000వేల రూపాయలతో కెసిఆర్ కిట్టు వంటి పథకాలను అమలుచేసి నిరుపేద ప్రజలకు ఎంత అండగా నిలిచారని ఆయన కొనియాడారు . 10 జిల్లాల తో తెలంగాణ ఏర్పడిన కెసిఆర్ నేతృత్వంలో 33 జిల్లాల ను ఏర్పాటుచేసి ప్రజలకు పరిపాలన, సేవలు అందుబాటులో కీ తెచ్చిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందన్నారు.



50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రజలను మోసం చేసిందని, స్థానిక ఎన్నికలలో ప్రజలు రైతులు ఆలోచించి ఓట్లు వేయాలని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం మిగులులో ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగులుగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు. రైతుల పండిస్తున్న పంటలకు సాగు నీరు అందించాలనే ఉద్దేశం తో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ను నిర్మించారని లక్షల ఎకరాలకు నీరు అందించి తెలంగాణ ను పాడి పంటలతో సస్యశ్యామలం చేసిన ఘనత కేసిఆర్ దే అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాళేశ్వరం కూలిపోతుందని విష ప్రచారం చేసి రైతుల కన్నా తండ్రీ అయిన కేసీఆర్ ను దూరం చేసి రైతుల పాలిట రాక్షస ఆనందం పొందుతున్నారని ఆయన మండిపడ్డారు.రైతులు సాగు చేసిన పంటలకు నీరు అందించేందుకు మారో సరి హల్ది వాగులోకి గోదావరి జలాలు వస్తున్నాయని, కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన చేసిన విమర్శలు తప్పు అని, రైతులకి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మరోసారి కాలేశ్వరం ప్రాజెక్టు పై విమర్శ చేస్తే సరైన పద్ధతిలో తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు.ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అలాంటి వారికి స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ఆయన తెలిపారు.

## ఘనంగా నూతన ఎంఈఓ ను సన్మానించిన బషీరాబాద్ మండల టిఎస్ పి ఆర్ టి యు అధ్యక్షుడు నర్సింహారెడ్డి

బషీరాబాద్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి



బషీరాబాద్ మండల నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన మంతటి జిహెచ్ఎం దూస రాములుని పి ఆర్ టి యు బషీరాబాద్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మండల, డిస్టిక్ ,స్టేట్ కార్యవర్గం సభ్యుల,ఆధ్వర్యంలో ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించి స్వీట్స్ తినిపించి,స్వాగతించి శుభాకాంక్షలు తెలియజేయనైనది, ఈ సందర్భంలో బషీరాబాద్ మండల్ పి ఆర్ టి యు సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ మీ నాయకత్వంలో మండలంలోని విద్యా రంగం మరింత అభివృద్ధి చెందాలని, ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నాం అని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్రాం ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అయుబ్ , ప్రధాన కార్యదర్శి రవీందర్ ,జిల్లా బాధ్యులు నర్సింలు అల్లావుద్దీన్,బిక్షపతి ముస్తఫా మండల అసోసియేట్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ఉపాధ్యక్షులు మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న పద్మదేవేందర్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి )

పాపన్నపేట మండల కేంద్రంలోని ప్రసన్నఆంజనేయ స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవాలలో పాల్గొన్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,నాయకులు సుభాష్ చంద్ర గౌడ్, పండరి గౌడ్, భూమా గౌడ్,బద్రి మల్లేశం అంతోని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భాజాపా ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం

**– ఇంటింటా ముమ్మర ప్రచారం**

**– మండల అధ్యక్షులు పంతులు హరీష్**



కొల్చారం( ప్రజాజ్యోతి )

కొల్చారం మండల కేంద్రంలో మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, టీచర్ ఏమ్మెల్సీ మరియు పట్టభద్రుల ఏమ్మెల్సీ ప్రచారంలో భాగంగా ఇంటింటాప్రచారం చెశారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల అధ్యక్షులు పంతులు హరీష్ ,ఏమ్మెల్సీ టీచర్స్ ఇంచార్జ్ గిరి. గ్రాడ్యుయేట్స్ ఇంచార్జ్ ఎంచర్ల శేఖర్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, గుండు నాని , బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పల్లె రవి కాంత్. కొల్చారం బూతు అధ్యక్షులు తమ్మలి సంతోష్, సంగాయిపేట బూత్ అధ్యక్షులు ఆకుల ఆంజనేయులు, రంగంపేట బూతు అధ్యక్షులు పోచందర్ , సీతారాం తాండ బూత్ అధ్యక్షులు,మలవత్ అంజి. వరిగుంతం బూత్ అధ్యక్షులు అరుణ్, అంశానిపల్లి బూత్ అధ్యక్షులు వడపల్లి రామకృష్ణ , రాంపూర్ భూత అధ్యక్షులు ఆకుల కృష్ణ , సీనియర్ నాయకులు రవి గౌడ్,ఏగొండ, తదితరులుపాల్గొన్నారు.

## 53 ఏళ్ల తర్వాత... స్నేహితుల కలయిక!

**– చదువులమ్మ సేవలో**



మెదక్ (ప్రజాజ్యోతి )

ఎక్కడో పుట్టారు.. ఎక్కడో పెరిగారు. కానీ చదువులమ్మ చెట్టు నీడ లో చేరి వారంతా ఆదివారం ఒక్కటయ్యారు. మెదక్ పట్టణంలో, ఇంటర్మీడియట్ మొదటి బ్యాచ్ 1972, చదువుకున్న క్లాస్మేట్స్ అందరూ హైదరాబాదులో కలుసుకున్నారు. చాలా ఉన్నత స్థానంలో ఉన్నారు.సరోజిని దేవి విద్యాసంస్థల చైర్మెన్ ఆర్. జనార్ధన్ రెడ్డి,రిటైర్డ్ టిఎస్.పి.సి.డి.ఎల్. డైరెక్టర్ తౌట శ్రీనివాస్, వివి సిల్క్స్ వనపర్తి వెంకటేశం, అల్లెంకి సుదర్శనం, వెంకటేశం, మేడిశెట్టి కుమార్, ఎస్.టి.ఓ. జగన్నాథం, డా. రామరాజు, నిజామాబాద్ విద్యాసంస్థల అధినేత క్రిష్ణయ్య, రిటైర్డ్ సబ్ ట్రెజరరీ అధికారి కోలిగడ్డ నర్సింలు, కో ఆపరేటివ్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ ఆకుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చైర్మన్ బీరం మాధవరెడ్డి



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

హైదారాబాద్ చంపాపేట లో విజయ కన్వెన్షన్ హాల్ లో మద్దిమడుగు దేవస్థాన డైరెక్టర్ జూలకంటి నాగిరెడ్డి కూతురి వివాహానికి ఆదివారం ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి నూతన ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ బీరం మాధవరెడ్డి , దేవేందర్ రెడ్డి ,డైరెక్టర్ పవన్, నరసింహ మద్దిమడుగు ఆలయ డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## గాజులరామారం భవాని నగర్ నూతనంగా ఎన్నికైన వెల్ఫేర్ అసోసియేషన్



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని భవానినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులుగా అధ్యక్షులు గోపాల కృష్ణ, జనరల్ సెక్రటరీ ప్రతాప్ రెడ్డి , ట్రెజరర్ వెంకటేష్ , శివరాం, చంద్రశేఖర్, జగన్ గార్లు నూతనంగా ఎన్నికైన సందర్బంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకి శాల్వాతో సత్కరించారు. ఈ సందర్బంగా హన్మంతన్న మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడు తోడుగా ఉంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ గా నియమితులైన భీమిడి జైపాల్ రెడ్డి

**- అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి)



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద తన రోజువారి కార్యాచరణ లో భాగంగా ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు స్వీకరించి, జైపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...నియోజకవర్గం ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ప్రజా పాలనలో సకల సంక్షేమం ప్రజాహితంగా ముందుకెళ్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి చేయాలి

**- ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు ఉమా మహేష్.**

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి)



క్రాంతి ఆటో యూనియన్ ఐడిపిఎల్ అడ్డ ఆటో డ్రైవర్ల సమావేశం నేడు గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ విచ్చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 12000 ఇస్తామని అదేవిధంగా మీటర్ చార్జీలు పెంచుతామని అనేక వాగ్దానాలు చేసి నేడు వాటిని అమలు చేయడంలో విఫలమైందని వెంటనే ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని కార్మిక సంఘాల్లో ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు గతంలో సమ్మె నోటీసులు ఇస్తే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో డ్రైవర్ల సమస్యలను నెరవేరుస్తామని చెప్పి నేటికీ రెండు నెలలు గడిచినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటు కరమని, రాష్ట్ర ఏఐటీయూసీ ఆటో డ్రైవర్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కూడా అన్ని ఆటో కార్మిక సంఘాలను కూడగట్టుకుని పెద్ద ఎత్తున ఆందోళనను నిర్వహిస్తామని, కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బూర్జువా పార్టీలే కాబట్టి అవి రెండు కూడా వ్యాపారవర్గ దృష్టితోటే పరిపాలన సాగిస్తాయని కార్మిక వర్గ దృక్పథంతో పనిచేయవని కార్మిక వర్గ దృష్టితోటి పనిచేసే ఏకైక పార్టీలు కమ్యూనిస్టు పార్టీలేనని కాబట్టి కార్మిక వర్గ లోకమంతా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఉంటే కార్మికులే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఈ విషయాన్ని కార్మిక నాయకులందరూ ప్రజలకు తెలియజేసేలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుమార్, ఆటో యూనియన్ నాయకులు విజయ్,చందు, పూర్ణ, యాదన్న, నగేష్, తోపాటు సుమారు 40 మంది ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## సహస్ర ఫిజియో రిహబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆర్థోపెడిక్ ఎముకలు కీళ్లు వైద్య శిబిరం

**- ప్రజాజ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి**



మనసురాబాద్ డివిజన్ పరిధిలోని సహారా ఎక్స్ రోడ్డు, సమీపంలోని "సహస్ర ఫిజియో, రిహబ్" ఇనిస్ట్యూట్స్ అఫ్ అడ్వాన్సుడ్ ఫిజియోథెరపీ, రిహ బిటేషన్ ఫిట్ నేస్ ఆధ్వర్యంలో ఉచిత ఆర్థోపెటిక్ వైద్య శిబిరాన్ని స్థానిక మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొప్పుల నరసింహారెడ్డి మాట్లాడుతూ పరిసర కాలనీల ప్రజలందరికీ గత 18 సంవత్సరముల నుండి డాక్టర్ ఆస లక్ష్మి నరసింహులు ఎంపీటీ ఆర్థోపెటిక్ అందుబాటులో ఉంటూ ఎన్నోరకాల సేవలందిస్తున్న వీరికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా అన్నారు శిబిరంలో ఆర్థోపెడిక్ డాక్టర్ సలహాలు, సూచనలు, మందులు, ల్యాబ్ పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయబడును అని అన్నారు. ప్రతి సంవత్సరం పేద, మధ్యతరగతి ప్రజలకు అనుకూలంగా ఈ వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అని వారు అన్నారు. వివిధ కాలనీల వాసులందరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు . ఈ సందర్భంగా డాక్టర్ ఆస లక్ష్మీ నరసింహులు మాట్లాడుతూ ఆరోగ్య శిబిరానికి దాదాపు 65 మంది వైద్య సేవలను పొందారని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు డాక్టర్ ప్రదీప్ ఎంఎస్ ఆర్థోపెడిక్ అందుబాటులో ఉంటారని వారు తెలిపారు. కీళ్ల నొప్పులు నడుము నొప్పులు మోకాళ్ళ నొప్పులు మెరుగుపరచడానికి ఆచరాత్మక పద్ధతులు కలిగి ఉంటుందని వ్యాయామ చికిత్స ఇందులో కండరాలు బలోపేతం చేయడానికి మెరుగు పరచడానికి పనితీరును పునర్దించడానికి నిర్దిష్ట మైనటు వంటి వ్యామలు ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు మేము నిర్వహించిన ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ప్రదీప్ డాక్టర్ భార్గవి, డాక్టర్ అబ్దుల్లా, డాక్టర్ అశ్విని, కృతి, సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం 17 వ తేదీన విజయవంతం చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు రామకృష్ణ ముదిరాజ్**

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 16:



జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో అపర భగీరథుడు తెలంగాణ కారణజన్ముడు రైతు బాంధవుడు తెలంగాణ ప్రదాత ప్రజల అభిమానాన్ని చురకొన్న ప్రజా నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ యొక్క జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి,అలంపూర్ శాసనసభ్యుడు విజయుడు,స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ల యొక్క ఆదేశానుసారం స్థానిక నేతలు సంకాపురం రాములు,ఆర్ఎస్ కిషోర్ మాజీ కౌన్సిలర్ సీ.ఎం సురేష్,సహకారంతో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు రామకృష్ణ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగంవిభాగం నాయకుల ఆధ్వర్యంలో ఐజ పట్టణములో గద్వాల జిల్లా గవర్నమెంట్ ఆసుపత్రి వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమయానికి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,కెసిఆర్ అభిమానులు,ప్రజలు యువకులు,మహిళలు, విద్యార్థులు,విద్యార్థినిలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని బిఆర్ఎస్ పార్టీయువజన విభాగ నాయకుడు రామకృష్ణ ముదిరాజ్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారితోపాటు వాల్మీకి బోయ సత్యం, మల్లికార్జున్, అనిల్,వీరేష్,అంజి, చిన్న తదితరలు పాల్గొన్నారు.

# ఏరులై పారుతున్న మురుగునీరు అవస్థలు పడుతున్న గ్రామస్తులు

- పట్టించుకోని గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక అధికారి ఆశాజ్యోతి
- ప్రజల సమస్యలు చెప్పడానికి వెళ్లిన గ్రామపంచాయతీలు మూతపడ్డాయి
- గ్రామ ప్రజల అవస్థలు పట్టించుకునే అధికారులు లేరని
- అధికారుల పాలన గ్రామ ప్రజలకు శాపంగా మారిందని
- అధికారులపై మండిపడుతున్న మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి రాము





మొయినాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పదవి కాలం ముగియగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిస్తుంది, పట్టింపు లేని ప్రత్యేక అధికారుల పాలనతో, గ్రామాలలో మురికి కాలువలు, డ్రైనేజీలు, శుభ్రపరచక, కంపు, కంపు, కొడుతున్నాయి, అనటానికి మొయినాబాద్ మండలంలోని యెన్కెపల్లి అనుబంధ గ్రామమైన జీవన్ గూడలో మురికి కాలువల డ్రైనేజ్ పరిస్థితి అధ్వానంగా తయారయ్యింది, మురికి డ్రైనేజీ కాలువలు, శుభ్రపరచక, అపరిశుభ్రతతో, కంపు కొడుతున్న మురికితో గ్రామస్తులు, అవస్థలు ఎదుర్కొంటున్నామని, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మురికి కాలువల శుభ్రత పట్ల గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, ప్రత్యేక అధికారి, ఆశాజ్యోతి కి తెలియజేసిన, పట్టించుకోవడంలేదని, మాజీ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ కుమ్మరి రాము, అధికారులు మీద మండిపడ్డాడు, గ్రామ ప్రజల అవస్థలు పట్టించుకునే అధికారులు లేరని, ఆ గ్రామ ప్రజలలో ఆవేదన వ్యక్తం అవుతుంది, అధికారుల పాలన గ్రామ ప్రజలకు శాపంగా మారిందని, గ్రామ శుభ్రత పట్ల ఏమాత్రం పట్టించుకోవడం లేదని, గ్రామ ప్రజలు మరియు కుమ్మరి రాము ఆరోపిస్తున్నారు, అపరిశుభ్రతతో కంపు కొడుతున్న మురికి కాలువల పట్ల సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే స్పందించి, ప్రజల అనారోగ్యానికి, గురి కాకుండా చూడాలని, కుమ్మరి రాము, మా గ్రామ సమస్యను వెంటనే స్పందించి పరిష్కరించాలని,మున్సిపల్ కమిషనర్ మమ్మద్ ఖాజా మొయిజుద్దిన్ కోరారు,

# కొంపల్లిలో గౌతమ్ నీరోకేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ని ప్రారంభించిన ఎం.పి.ఈటేల రాజేందర్.





(ప్రజా జ్యోతి దినపత్రిక కొంపల్లి ఫిబ్రవరి-16)

కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పోచ్చమ్మ గడ్డలోని గౌతమ్ నీరో కేర్ నీరో మరియు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ని ఆదివారం నాడు సి.ఈ.ఓ శశిధర్ గౌడ్ తో కలిసి స్థానిక పార్లమెంటు సభ్యుడు ఈటేల రాజేందర్ పాల్గోని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ కొంపల్లి లోని ఇది రెండవ బ్రాంచ్ అని మొదటి బ్రాంచ్ కే.పి.హెచ్.బి.లో ఉందని తమ హాస్పిటల్లో అధునాతనమైన పరికరాల తో వైద్యం అందిస్తున్నామని సుమారు 40 మంది సిబ్బంది మరియు వైద్యులచే హాస్పిటల్ ప్రారంభోత్సవం చెయ్యడం జరుగుతుందని తెలిపారు. బయట హాస్పిటల్ లతో పోల్చితే తమ హాస్పిటల్ లో తక్కువ ధరకై వైద్యం అందుబాటులో ఉందిని ఎలాంటి అత్యవసర సమయంలో వచ్చిన ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఉదయ్ గౌతమ్. డా:శ్రీనీఖిల్ కుమార్ లతో పాటు వివిధ పార్టీల నాయకులు స్థానిక కాలనీ ప్రజలు. వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హైటెక్స్ లో రాగం వారి వివాహ మహోత్సవం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):



శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ సుజాత యాదవ్ దంపతుల ప్రధమ కుమారుడు రాగం అనిరుద్ యాదవ్,జాగృతి సాయి వివాహం హైదరాబాద్ లోని హైటెక్స్ లో అంగరంగ వైభవంగా జరిగింది.ఆదివారం ఉదయం 8.19 నిమిషాలకు ఈ జంట మూడుముళ్ల బంధంతో ఒకటి అయ్యారు.హైదరాబాద్ హైటెక్స్ లో వివాహ మహోత్సవ వేడుకకు రాజకీయ నాయకులు ప్రముఖులతో పాటు పారిశ్రామిక వేత్తలు, ఇరుగుపొరుగు రాష్ట్రాల నుంచి ప్రముఖులంతా విచ్చేసారు. పారిశ్రామిక దిగ్గజాలు ఈ వేడుకకు హాజరవుతుండడంతో భారీగా రక్షణ వలయాల్ని కూడా ఈ వేడుకల్లో ఏర్పాటు చేశారు. వేకువజాము 7 గం.ల నుంచే హైటెక్స్‌లో అతిధులతో పరిణయం హడావుడి మొదలైంది. ప్రముఖులంతా ఈ వివాహానికి హాజరయ్యి...వధూవరులకు తమ శుభాకాంక్షలు తెలియచేశారు.రాగం నాగేందర్ యాదవ్ వివాహానికి వచ్చిన ప్రముఖులను అందరినీ పలకరిస్తూ వివాహ వేడుకను అందంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ వేడుకకు రాజకీయ ప్రముఖులతో పాటు ఆయన అభిమానుల భారీ సంఖ్య రాకతో సందడి నెలకొంది. వివాహ వేడుకకు రాజకీయ ప్రముఖులు గౌరవ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపి రఘునందన్ రావు,ఎంపి కొండా విశ్వశ్వర్ రెడ్డి,పిఏసీ చైర్మెన్,ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, ఎంపి అనిల్ కుమార్ రెడ్డి,మాజీ మంత్రి కేటీఆర్,మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్,మాజీ ఎంపి హన్మంత్ రావు, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్,మన్నే సతీష్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్ పర్సన్ శివసేన రెడ్డి, తదితర డివిజన్ల కార్పొరేటర్లు, ఇతర పోలీస్ డిపార్ట్మెంట్ ఉన్నత అధికారులు పలువురు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించారు.

# ఘనంగా మల్లన్న స్వామి కళ్యాణం..!

- షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



నందిగామ, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):

మల్లన్న మల్లన్న నీకు కోటి కోటి దండాలు మల్లన్న దయగల దేవుడవు మల్లన్న అంటూ భక్తులు మల్లన్న స్వామిని ఆరాధించారు. నందిగామ మండల పరిధిలోని బండోనిగూడ గ్రామంలో మల్లన్న స్వామి ఆలయ నాలుగో వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, జంగ నరసింహ, మాజీ ఎంపీపి శివశంకర్ గౌడ్, కొమ్ము కృష్ణ, కావాలి కృష్ణ, శివ శంకర్ శ్రీశైలం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు

- 108 కలశాలుతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకం
- సంతానార్తులకు గరుడ ప్రసాదం అందజేత





జహీరాబాద్, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ )

పట్టణ పరిధిలోని మహేంద్ర కాలనీలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛా రణలమధ్య108 కలశాలుతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకంచి, భక్తులు బహుకరించిన కిరీటము, కంటాభరణము ,నాగాభరణలను స్వామి వారిని అలంకరించారు. తిరుమల తిరుపతి దేవస్థాన అర్చకులు రాఘవా చార్యులు, ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ చారి ఆధ్వర్యంలో ధ్వజారోహణ పూజ జరిపించి సంతానార్తులకి గరుడ ప్రసాదాన్ని అందజేశారు. కమిటీ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎంజీ ఆటో ప్రవీణ్, జేసీ బ్రదర్స్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు నరసింహారెడ్డి సెక్రటరీ నచం రాజేష్ సంగారెడ్డి, వీర స్వామి, ఉమామహేశ్వరరావు జీ ఎస్ నాయుడు, చంద్రకాంత్ రెడ్డి, భాగ్యేశ్వర్, ట్రెజరర్ నరసింహారెడ్డి మహిళలు, బిజెపి మహిళా మోర్చా శోభరాణి, జయ, పట్లోల రాజేశ్వరి, హేమశ్రీ విశాలాక్షి, సురేఖ, ప్రభావతి, పద్మ, శశికళ, జగదేవి, సుజాత, నిర్మల వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తునికి నల్ల పోచమ్మ ఆలయం భక్తుల రద్దీ

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 16

మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ శర్మ లు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు శ్రీ నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ



ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈ ఓ రంగా రావు ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రలతో విద్యార్థులకు విజ్ఞానం వెల్దుర్తి ఉన్నత పాఠశాల హెచ్ఎం సాంబయ్య






మెదక్ జిల్లా వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 16

విజ్ఞాన విహారయాత్రలు విద్యార్థుల విజ్ఞానం పెంపుకు ఎంతో దోహదపడుతుందని వెల్దుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు క్షేత్రస్థాయి సందర్శనలతో తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం తెలంగాణ ఎక్స్పోజర్ విసిట్ ( ఫీల్డ్ సందర్శన ) పేరుతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. అందులో భాగంగా ఆదివారం వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులను పర్యావరణ హిత పర్యాటకం , ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్, చారిత్రక, సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలు, శాస్త్రీయంగా ప్రాముఖ్యం ఉన్న ప్రదేశాలు వరంగల్ వేయి స్తంభాల గుడి,రామప్ప ఆలయాలు సందర్శించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలోని చారిత్రక ప్రదేశాలతోపాటు, పర్యాటకంతో స్థానికంగా ఆర్థిక ప్రయోజనాలు కలగడమే కాకుండా.. విద్యార్థులను ఎడ్యుకేట్ చేసేందుకు, వారికి మానసికోల్లాసాన్ని కలిగించేందుకు కూడా దోహదం చేస్తాయన్నారు. తరగతి గదిలో పాఠాలు నేర్చుకునే విద్యార్థి, తరగతి బయట ఎక్కువ నేర్చుకునే అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఖర్చులతో విద్యార్థులను వరంగల్ లోని వేయి స్తంభాల గుడి, లక్నవరం, రామప్ప దేవాలయాలను సందర్శించి వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ ,ఉద్యోగ సమస్యలపై ప్రశ్నించే గొంతుకులను శాసన మండలికి పంపించండి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

విద్యా సమస్యలు,నిరుద్యోగ సమస్యలు తెలిసిన వ్యక్తి,విద్యావేత్త, సామాజిక ఉద్యమకారుడు, తన 19 సంవత్సరాల ఉద్యోగానికి రాజీనామా చేసి సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణను గెలిపించి, శాసనమండలికి పంపాలని నిరుద్యోగ హక్కుల నేత,అశోక అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్ ను పిలుపునిచ్చారు. మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నిరుద్యోగులు ఉద్యోగులు పట్టబద్రులు బిఎస్పి బలపరిచిన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కు 3వ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన నిరుద్యోగ సమస్యలు ఎట్లా ఉన్నాయో అట్లనే ఉన్నాయి. గత టీఆర్ఎస్ ప్రభుత్వంప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్రమైనటు వంటి అన్యాయ చేస్తున్నాయి. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పేసి కేవలం 12 వేల ఉద్యోగాలే ఇప్పటివరకు నింపడం జరిగింది. అలాగే ఉద్యోగులకు సంబంధించి 317 జీవో తీసుకొచ్చి ఇబ్బందుల గురి చేశారన్నారు. అలాగే ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితులలో ఇవాళ్ళ రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ విద్యార్థుల గురించి, నిరుద్యోగుల గురించి మాట్లాడే నాథుడే కరవయ్యారని, 19 సంవత్సరాలుగా ఉద్యోగ జీవితాన్ని కొనసాగించిన, అలాగే ఒక లెక్చరర్ గా పనిచేసినటువంటి ప్రసన్న హరి కృష్ణకి నిరుద్యోగ సమస్యలు, విద్యార్థుల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి, మేధావి యూనివర్సిటీలలో చదువు




కున్నటువంటి వ్యక్తి అయినటువంటి ప్రసన్నను గెలిపిస్తే చట్టసభల్లో వాళ్ళ తరఫున తమ వానిని వినిపించి వాళ్ళ గలాన్ని వినిపించి, వాళ్ళ సమస్యల పరిష్కారానికి ఆయన ముందుండి పోరాడుతారని స్పష్టం చేశారు. డబ్బుల సంచులతో వస్తున్న బీజేపీ, కాంగ్రెస్ వ్యక్తులను గెలిపిస్తే వాళ్ల ఆస్తులు పెరుగుతాయి తప్ప సమస్యలు పరిష్కారం కావన్నారు. ప్రభుత్వ బడి మూత పడుతుంది,కార్పొరేట్ రాజ్య మేలుతుందని జీవో 46, జీవో 29, జీవో 317లతో నిరుద్యోగులను, ఉద్యోగులను రోడ్డున పడేశారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఓయూ విద్యార్థి నేత సుకేశ్, బంజారా శక్తి మూవ్ మెంట్ రాష్ట్ర యువజన అధ్యక్షులు దేవేందర్ జాదవ్, రవినాయక్, వినోద్ నాయక్ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, ప్రవీణ్ రాజ్, నాగరాజు ప్రణీత్, రంజీత్ పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన ఎమ్మెల్యే మాణిక్ రావు





జహీరాబాద్, ఫిబ్రవరి 16( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ పరిధిలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, డిఆర్ యూసీసీ మెంబర్ షేక్ ఫరీద్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, పాక్స్ చైర్మన్ మచ్చేందర్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజి కేతకీ సంగమేశ్వర స్వామి వారి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, హాజరైన మాజి సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రేగోడు ప్రీమియర్ లీగ్




ప్రజా జ్యోతి రేగోడు

రేగోడు మండలంలోని క్రికెట్ ఆటలు మేలిమి వజ్రాలను వెలికి తీసే లక్ష్యంగా నిర్వహించినటువంటి రేగోడు ప్రీమియర్ లీగ్ ఆదివారం అట్టహాసంగా ముగిసింది. ఈ రెండు రోజులు నిర్వహించిన పోటీలకు 6 ఫ్రాంచైజీలు రాగా రెండు రోజులు లీక్స్ నీ నిర్వాహకులు నిర్వహించారు. వరల్డ్ వైడ్ ప్రీమియర్ లీగ్ స్థాయిలో ఆటగాళ్లను ముందుగా రిజిస్ట్రేషన్ చేయించి వారిని పద్ధతిగా వేలంపాటలు సైతం కొనుగోలు ప్రక్రియను నిర్వహించి ఫ్రాంచైజీలు ఆటగాలను తీసుకున్నారు. ఈ రేగోడు ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ లో ఫైనల్ కీ ఇమేజ్ ఫోటోగ్రఫీ మరియు పవర్ డీజే 97 ప్లస్ టీమ్స్ రాగా ఇమేజ్ ఫోటోగ్రఫీ ఫైనల్ కప్ కైవసం చేసుకుంది. ట్రోఫీ బహుకరణ కార్యక్రమానికి మండలంలోని రాజకీయ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరైనారు మరియు విన్నర్లకి ట్రోఫీని బహుకరరించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మున్నూరు కిషన్, మాజీ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్, కోఆప్షన్ చోటు మియా, మాజీ ఎంపీటీసీ మన్నె నరేందర్ మరియు అనిత రామా గౌడ్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ నాగేందర్రావు కులకర్ణి, వట్పల్లి ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రదీప్ పాటిల్, అలిగే ఆనంద్, ఫ్రాంచైజీ ఓనర్స్ అఖిల్ మియా, పూర్ణచందర్, లడ్డు లక్ష్మణ్, నరేష్, దిగంబర్, సంతోష్ రావు, నిర్వాకులు కర్ణకోటి మహేష్, కొండాపురం మధు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న వారినే గెలిపించండి

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమల రెడ్డి ఇన్నారెడ్డి**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అభ్యర్థిని ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో కలలతో ఉద్యోగ ఉపాధ్యాయులుగా భవితను ప్రారంభించిన ఉపాధ్యాయులకు పిఎఫ్ ఆర్ డి ఏ అనే నూతన చట్టం ద్వారా పెన్షన్ విధానం అంధకారమయం చేసి ఆశలను ఆవిరి చేసిందని,ఇందుకోసం ఒక్కరైతే ఒంటరే...ఒక్కటైతే ఉప్పెనే అనే నినాదంతో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల భద్రత భరోసాని తన బాధ్యతగా మొదలెట్టిన ఈ సిపిఎస్ వ్యతిరేక మహోద్యమ ప్రయాణం అంచెలంచెలుగా ఎదిగి ఐదు రాష్ట్రాలలో పాత పెన్షన్ పునరుద్ధరణకు నాంది పలికిందని, అదేవిధంగా తెలంగాణలో కూడా తాను ఎమ్మెల్సీగా భరిలో ఉన్నానని,తనను గెలిపిస్తే తప్పకుండా సిపిఎస్ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణకు పాటుపడతానని, ఉపాధ్యాయ,ఉద్యోగులకు హామీ ఇచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ లలో తనను ఓటు ద్వారా గెలిపించుకుని సిపిఎస్ మహమ్మారిని అంతం చేసే మరో




అడుగు దూరంలో ఉన్నామని ప్రతి ఒక్కరూ నూటను తమ బాధ్యతగా భావించి తనను గెలిపించాలని తప్పకుండా నిరుద్యోగ,ఉద్యోగుల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.

# రేవంత్ రెడ్డిది టైం పాస్ పాలన బీఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లాయి

**- ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ కు నిరుద్యో గులు ఎందుకు ఓటేయ్యాలి**

**- రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

కాంగ్రెస్ సర్కార్ నిర్వహించిన కులగణన పై రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లడారు. ముస్లింల కోసమే కులగణన చేశారని ఆరోపించారు. కులాల మధ్య చిచ్చు పెడుతు కుల రాజకీయాలు చేస్తున్నారన్నారు. బీసీల జాబితాలోకి ముస్లింలను చేర్చి వారి పొట్టగొడుతున్నారని విమర్శించారు. బీసీల హక్కులను హరింపజేయడం రాహుల్ గాంధీ రోల్ మోడల్ లా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరువ య్యారన్నారు. బీ ఆర్ ఎస్ పార్టీకి రాష్ట్రంలో రాజకీయంగా నూకలు చెల్లాయన్నారు. దేశమంతా బీజేపీ గాలి వీస్తోందని, ఎమ్మెల్సీ ఎన్నిక రాష్ట్ర రాజకీయాల్లో మలుపు కాబోతోందన్నారు. ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ కు నిరుద్యో గులు ఎందుకు ఓట్లేయాలన్నారు. టీచర్లకు డీఏ లు, పీఆర్సీ లు ఇవ్వకుండా ఓట్లు ఎలా అడుగుతారని నిలదీశారు. కుల గణన పై చిత్త



శుద్ధి లేకనే రేవంత్ రీ సర్వే చేపడతున్నారన్నారు. ఏడాది గడిచిన రూ.8000 కోట్ల ఫీజు రీయింబర్స్ బకాయిలు చెల్లించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారన్నారు. నిరుద్యోగ యువతను కేసీ ఆర్ మోసం చేశాడన్నారు. రేవంత్ రెడ్డి టైం పాస్ పాలన చేస్తున్నారని విమర్శించారు. కార్య క్రమంలో ఎంపీ ధర్మపురి అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, బీజేపీ జిల్లా అధ్యక్షు డు దినేశ్, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి, పట్టభద్రుల బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, టీ చర్ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య , కార్యకర్తలు పాల్గొన్నారు.

# కులగణన జరిగితే వాటాల గురించి ప్రశ్నిస్తారని ఎంపి అర్వింద్ భయపడుతున్నారు

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

కులగణన చేయడం ద్వారా ఎవరి వాటా ఎంత అని తెలిస్తే తమ ఉనికికే ప్రమాదం అవుతుందని,ప్రతి ఒక్కరు తమ వాటా అడుగుతారని అరవింద్ భయపడుతున్నాడని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం మానాల మోహన్ రెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కుల గణన చెయ్యలా వద్దా అని బండి సంజయ్,అరవింద్ చెప్పాలని,బీసీ లో మైనారిటీలు ఎలా ఉంటారని బీజేపీ ప్రశ్నిస్తుందని, మరి మోదీ ప్రవేశ పెట్టిన ఈడబ్ల్యుఎస్ కోటాలో మైనారిటీలు లేరా అని ప్రశ్నించారు. అరవింద్ వారి స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని, కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత వచ్చిందని,కుల గణన విషయంలో బీజేపీ పాత్ర ముఖ్యంగా ఎంపి యొక్క అభిప్రాయం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. జిల్లాకు అప్పుడప్పుడు వస్తూ ప్రభుత్వంపై మాట్లాడితే ఊరుకునేది లేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్సీ అభ్యర్థి లేడా అని మాట్లాడుతున్నాడని ఇది అరవింద్ కు బుద్ధిలేని తనానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ, అభ్యర్థి నరేందర్ రెడ్డి అని జిల్లా పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి



గెలిపించాలని, ఉపాధ్యాయ ఏమ్మెల్సీకి సంబంధించి ఉపాధ్యాయులకే వదిలేశామన్నారు. ప్రతి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని ఆయన అన్నారు. బీజేపీ అనేది ఒక జుటా బద్మాష్ పార్టీ అని, బీసీలుగా ఉన్న బీజేపీ నాయకులు బీసీ కులగణనను వ్యతిరేకి స్తున్నారని అది వాళ్ల పిచ్చితనానికి నిదర్శనం అని ఆయన అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు కేశవేణు, నరాల రత్నాకర్, రామర్తి గోపి, ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు వేణు రాజ్, రాజ నరేంధర్ గౌడ్, జావీద్ అక్రం, గడుగు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదినం సందర్భంగా వృక్షార్చన పోస్టల్ ఆవిష్కరణ



రామారెడ్డి ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)

కేసిఆర్ జన్మదినం సందర్భంగా వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం ఈ నెల 17న పురస్కరించుకొని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జజాల సురేందర్ కోరారు. రాష్ట్రం, దేశంతో పాటు సమస్త భూగోళాన్ని నివాస యోగంగా మార్చాలని సంకల్పంతో గ్రీన్ ఇండియా చాలెంజ్ నిర్వహిస్తున్న ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి,నాటి మొక్కతో సెల్ఫీ దిగి 9000365000 నెంబర్ కు వాట్సప్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ బోజ నారాయణ, ఎల్లారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి సంతోష్ రావు, రామారెడ్డి మండల ఇంచార్జి జీర్ల పాల మల్లేశ్, కపిల్ రెడ్డి, మార్కంటి బుచ్చన్న, నగర్ మాజీ సర్పంచ్ శ్రీనువాస్,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీలు పార్టీ నాయకులు గొల్లపల్లి మాజీ అధ్యక్షుడు జీర్ల సత్యనారాయణ, మాజీ యూత్ అధ్యక్షుడు జీర్ల సాయి, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మాత నల్ల పోచమ్మ బోనాల ఊరేగింపు



మెదక్ ప్రతినిధి( ప్రజాజ్యోతి ):

మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో పసుపులేరు ఒడ్డున ఉన్న శ్రీ మాత రేణుక ఎల్లమ్మ 31వ వార్షికోత్సవం ను పురస్కరించుకుని ఆదివారం ఆటోనగర్ లో గల మాత నల్లపోచమ్మ ,గట్టమ్మకు, ముత్యాల మ్మకు, బొరంచమ్మకు మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వ హించారు.ఈ బోనాల ఊరేగింపు నవాపేట్, పిట్లంబేస్, ఫతేనగర్, దయరా, నర్సఖేడ్ ,కొలిగడ్డ, వెంకట్రావు నగర్, ఆయా ప్రాం తల నుంచి వచ్చిన మహిళలు అమ్మవారికి బోనాలుసమర్పించారు .అంతకు ముందు మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం తో పాటు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో లో రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ విద్యా దర్ గౌడ్ , గౌడ సంఘం అధ్యక్షులు మంగ రమేష్ గౌడ్ , సం ఘం నాయకులు నాగరాజు గౌడ్, నర్సింలు గౌడ్, ముత్యం గౌడ్, అశోక్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, వెం కట గౌడ్, కృష్ణ గౌడ్, నాగభూషణం గౌడ్, మంగ శ్రవణ్ గౌడ్, మదూరి కృష్ణ గౌడ్, నారగౌడ్, జనార్దన్ గౌడ్, శంఖర్ గౌడ్, పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ శిక్షణ తరగతుల్లో జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:

కొత్తగా ఎన్నుకోబడిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, జిల్లా అధ్యక్షులు ,నియోజకవర్గ అధ్యక్షులకు మూడు రోజులపాటు శంషాబాద్‌లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఢిల్లీ నుండి వచ్చిన ప్రత్యేక బృందం నాయకులకు శిక్షణ ఇస్తున్నారు. ఈ నెల 16 నుండి 18వ తేది వరకు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. ఈ శిక్షణలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ తో పాటు రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరాల నీహార్,నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ అధ్యక్షులు ఆశల మహీందర్ ఉన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి

- అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ





కల్వకుర్తి, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):

దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి అన్నారు ఆదివారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్ర ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం నిర్వహణ కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక దర్శనం కల్పించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, గౌసుద్దీన్, గొడుగు చంద్రశేఖర్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, తాండ్ర తిరుపతయ్య, ఆవ ఐలేను, మల్లారెడ్డి, గొడుగు లక్ష్మయ్య,గంజి రమేష్, ఆంజనేయులు, వెంకటయ్య, యువజన నాయకులు వట్టపు కిషోర్, మార్చల్ల శ్రీనివాసులు, పలుస శ్రీకాంత్ గౌడ్, రాజు గౌడ్, రామకృష్ణ, రమేష్, అల్లుడు కృష్ణ, రాము గౌడ్, శరత్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హరితహారం మొక్కలు అగ్గిపాలు

- నిప్పుపెట్టడంతో కాలిపోయిన చెట్లు.
- లోపించిన పర్యవేక్షణ.
- రాయి కోడ్ లో చెట్ల కాలిపోయిన వైనం.

నర్వ ఫిబ్రవరి - 16 ( ప్రజా జ్యోతి )

రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టిన హరితహారం పథకం అభాసుపాలవుతోంది.జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఉపాధి హామీ పచ్చదనం పెంపులో కీలకంగా మారాల్సిన, అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ కార్యక్రమం నిర్వీర్యమవుతోంది.నాటిన చెట్లు కొంత మంది రైతుల నిర్లక్ష్యం కారణంగా రోడ్ల వెంట ఉన్న పెద్ద చెట్లు,వృక్షాలు కాలి బూడిద అవుతున్నాయి.మండలంలోని రాయి కోడ్ గ్రామం లో రహదారికి ఇరువైపులా రూ.లక్షలు వెచ్చించి చెట్లను పెంచారు.కొంత మంది రైతులు పొలాలను చదును చేసుకొనుట లో భాగంగా పొలాల్లో నిప్పు పెట్టడంతో మంటలు రోడ్డు అంచుల వరకు చేరి ఎన్నో చెట్లు కాలిపోయాయి.దీంతో రూ.లక్షల నిధులు వృథా అయ్యాయి.

లక్ష్యం నీరుగారుతోంది..?

మక్తల్ నియోజకవర్గం నర్వ మండల లోని రాయి కోడ్, పాతర్చేడు, రాజుపల్లి, రాంపూర్, లంకాల్, యాంకి, ఉందే కోడ్, జంగం రెడ్డి పల్లి, పెద్ద కడుమూర్, సీపూర్,కల్వాల్ తదితర గ్రామాలకు వెళ్లే రోడ్ల వెంట గ్రామాల్లో వందల సంఖ్యలో చెట్లు పెంచారు. సరైన ప్రణాళికలు లేక పోవడంతో రోడ్ల వెంట విద్యుత్తు తీగల కింద నాటారు. ఏపుగా పెరగగానే విద్యుత్తు సమస్య తలెత్తుతుందని కొమ్మలు, చెట్లను నరికి వేస్తున్నారు. ఈదురుగాలులు, వర్షాలకు చెట్లు విరిగి విద్యుత్తు తీగలపై పడుతున్నాయని వాటిని నరికి వేస్తున్నారు.



ప్రత్యేకాధికారులు దృష్టిపెడితేనా?

సర్పంచుల పదవీ కాలం ముగిసి ప్రత్యేకాధికారుల పాలన రావడంతో వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది.ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సొంత జిల్లా రైతులను సీఎం రేవంత్ విస్మరిస్తున్నారు





-ఉదండాపూర్ బాధితులకు పరిహారం వన్ టైం సెటిల్మెంట్ చేశాకే ప్రాజెక్ట్ పనులు మొదలుపెట్టాలి

-మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ

జడ్చర్ల : ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)

సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డనే అయితే ఉదండాపూర్ ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు..భూములు ఇళ్ల స్థలాలు కోల్పోయిన తమకు ప్రభుత్వం పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలంటూ మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం ఉదండాపూర్ ప్రాజెక్టు ముంపు బాధితులు ప్రాజెక్టు నిర్మాణ పనులను నిలిపివేసి గత ఐదు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ దీక్షా శిబిరానికి చేరుకొని ముంపు బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ముంపు బాధితులకు న్యాయం చేస్తామని సరైన పరిహారం చెల్లించకుండా వారికి అన్యాయం చేసిందని తాము అధికారంలోకి వస్తే 25 లక్షల రూపాయల ప్యాకేజీ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముంపు బాధితుల సమస్యలను గాలికి వదిలేసిందని సీఎం రేవంత్ రెడ్డి నిజంగా పాలమూరు బిడ్డనే అయితే ఉదండాపూర్ ముంపు బాధితుల సమస్యలను పరిష్కరించాలని ఏకకాలంలో వారికి పూర్తిస్థాయి పరిహారం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రాజెక్టు కాంట్రాక్టర్ల ఎస్టిమేషన్ పెంచి కమిషన్ల కోసం ప్రభుత్వం పని చేస్తుందని కానీ బాధితుల పరిహారం మాత్రం పెంచడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఉదండాపూర్



రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పరిహారం ఇవ్వాలని ఒక్కొక్కరికి 26 లక్షల ప్యాకేజీని అని ఇస్తామన్న మాట నిలుపుకోవాలని అన్నారు రైతులు పరిహారం ఇవ్వాలని నిలదీస్తే బెదిరిస్తారని ప్రశ్నించారు ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే వారి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి మాట్లాడి ఉదండాపూర్ రైతులకు న్యాయం చేయాలని సూచించారు. ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితుల సంఘీభావ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, బీజేపీ నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాల వర్ధన్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ముచ్చర్ల కృష్ణయ్య,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, సీనియర్ నాయకులు సామల నరసింహులు, పట్టణ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, మండల అధ్యక్షులు రమేష్ జి, శివశంకర్ రెడ్డి, మోహన్ నాయక్, శ్రీనివాస్ గౌడ్ రామకృష్ణ, వల్లూర మహేష్, మహేందర్ నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన కేసారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

## ఉత్సాహంగా పాల్గొన్న గ్రామయువకులు







- ప్రథమ బహుమతిగా ఎల్లేష్ జట్టు
- ద్వితీయ బహుమతిగా అబ్బాస్ జట్టు

మోమిన్ పేట్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి )

మోమిన్ పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో నిర్వహించిన కేసారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 01 ఆదివారం నాడు ఘనంగా ముగించబడింది. క్రికెట్ టోర్నమెంట్ మొత్తం గ్రామ పెద్దలే నిర్వహించడం విశేషం కేసారం గ్రామంలో రాజకీయాలకు అతీతంగా కులమతాలకు అతీతంగా యువకులంతా ఐక్యమత్యంగా ఒక తాటిపై ఉండాలని మనస్పర్ధలు రాకుండా స్వేచ్ఛగా ఉండేందుకే ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని గ్రామ పెద్దలు అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం పట్ల యువతకు శారీరక దృఢత్వం పెరగడంతో పాటుగా మానసిక దృఢత్వం కూడా మెరుగవుతుందని అన్నారు అలాగే మొదటి బహుమతి గెలుపొందిన ఎల్లేశం జట్టుకు అభినందనలు తెలియజేశారు ద్వితీయ బహుమతి గెలిచిన అబ్బాస్ టీంకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి క్రీడలు నిర్వహించడం పట్ల మానసిక ఒత్తిడి దూరమవుతుందని అన్నారు అలాగే భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించేందుకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ టోర్నీలో భాగంగా మొదటి బహుమతి గెలిచిన జట్టుకు 12 వేల రూపాయలు అందించారు ద్వితీయ బహుమతి గెలిచిన జట్టుకు 7000 రూపాయలు అందించడం జరిగింది. టోర్నమెంట్ బెస్ట్ బ్యాటర్ గుజ్జరి రాజేష్ కుమారుని అందరూ అభినందించారు క్రీడలలో గెలుపు ఓటములు అనేవి సహజంగా జరిగేవే కాబట్టి అపజయాలకు కృంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నం చేయాలని అన్నారు ఈ టోర్నమెంట్ దాతలు లాయక్ అలీ అంజయ్య చంద్రయ్య అబ్బాస్ నర్సింలు కిష్టయ్య మహిపాల్ మల్లేశం సుదర్శన్ ఆనందం ఇమ్రాన్ అశోక్ తదితరులు వివిధ రకాల బహుమతులతో పాటు టోర్నీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిట్టెంపల్లి సుభాష్ రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి బుచ్చిరెడ్డి మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు

# విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం..చేసుకోవాలి:మొహరిల్ శ్రీనివాస్ రావు

ప్రజా జ్యోతి బాన్సువాడ, ఫిబ్రవరి 16.

బాన్సువాడలో గల సాయి కీర్తి జూనియర్ కళాశాలలో టీజీ సెట్ మోడల్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవకుడు,ASR ఫౌండేషన్ చైర్మన్ మొహరిల్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మోడల్ టెస్ట్ రాసిన విద్యార్థులు ఇంటి వద్ద కూడా సమయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని, విద్యార్థులు మరియు తల్లి దండ్రులు కూడా TV లకు, ఫోన్ లకు దూరంగా ఉండాలని, పిల్లలు చదువుకోవడానికి అనుకూలమైన వాతావరణం కల్పించాలని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం అనేక గురుకులాలు ఏర్పాటుచేశాయని, పేద పిల్లల కోసం 5 వ తరగతి నుండి డిగ్రీ వరకు BC, SC, ST మరియు మైనారిటీ వర్గాల కోసం అనేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటుచేసిందని వాటిని వినియోగించుకోవాలని అన్నారు. ASR ఫౌండేషన్ ద్వారా అయ్యాల సంతోష్ మరియు సభ్యులు అందిస్తున్న సేవ కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని అన్నారు.



అనంతరం మోడల్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ASR ఫౌండేషన్ వ్యవస్థపాకులు అయ్యాల సంతోష్, ఫౌండేషన్ సభ్యులు కల్లూరి రాజా రాం, రోటే సాయిలు, పర్వయ్య,నాగరాజు,మన్నే సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆ పాఠశాల విధులకు పంతులమ్మ డుమ్మా..

- గతంలో ఎన్నో ఫిర్యాదులు
- డిప్యూటేషన్ పేరుతో కాలయాపన..?
- గుడ్ల దొంగతనం పై విచారణ శూన్యం..?

కామారెడ్డి ప్రతినిధి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 16

నేటి బాలలే రేపటి పౌరులు అనే సామెత నిజం కావాలంటే ముందుగా విద్యార్థి దశలో అంచలంచెలుగా ఎదగడానికి తోడ్పడి, ఆ యొక్క విద్యార్థి కి తల్లి తండ్రి తర్వాత గురువే దైవంగా భావించే ఉపాధ్యాయురాలు ఆ పాఠశాల విధులకు హాజరు కాక..? పైగా రిజిస్టార్ లో క్యాజువల్ లీవ్, మెడికల్ సిక్ లీవ్, బ్యాంకు ప్రపోజల్ లీవ్, ఇతరత్రా కారణాల లీవులతోపాటు విధులకు హాజరు కాకుండా విద్యార్థులకు సరైన విద్య అందించాల్సిన బాధ్యతను విస్మరించి. కాలయాపన చేస్తున్న పంతులమ్మ, ఈ విషయంపై పూర్తి సమాచారం కప్పిపుచ్చుతున్న విద్యాశాఖ, ఆ మండల ఎంఈఓ ను వివరణ కోరగా వాస్తవానికి కొన్ని రోజులు డిప్యూటేషన్ పై వెళ్లడం జరిగింది. తదుపరి మెడికల్ లీవ్ తీసుకోవడం జరిగిందని, అదేవిధంగా ఇన్చార్జ్ బాధ్యతలు సబార్డినేటర్ ఉపాధ్యాయులకు గానీ ఇవ్వకుండా, తనకు కూడా పూర్తి సమాచారం



తెలవకుండా లీవ్ తీసుకోవడంపై ఆంతర్యం ఏమిటి..? ఈ యొక్క టీచర్ అమ్మ వెనకాల జరుగుతున్న తతంగం ఏంటి..? అదే పాఠశాలలో రిజిస్టార్ లో సిగ్నేచర్ ఫోర్జరీ జరుగుతున్నట్టు సమాచారం. లేక మరో రిజిస్టర్ వాడుతూ జెన్యూన్ గానే ఇంటివద్ద సంతకాలు పెట్టుకుంటు న్నట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంపై ఉన్నత అధికారులకు, డిఇఓ కు ఫిర్యాదు చేయడానికి ఆ గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు మంతనాలు జరుపుతున్నారని సమాచారం

# కేసిఆర్ జన్మదివం సందర్భంగా నేడు వృక్షార్చన కార్యక్రమం

- వృక్షార్చన పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి
- ప్రతిఒక్కరూ మూడు మొక్కలు నాటాలని విజ్ఞప్తి



పరిగి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవ సందర్భంగా నేడు నిర్వహిస్తున్న వృక్షార్చన కార్యక్రమం రాష్ట్రం, దేశంతో పాటు సమస్త భూగోళాన్ని నివాసయోగ్యంగా మార్చాలనే సంకల్పంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నిర్వహిస్తున్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొని ప్రతిఒక్కరూ మూడు మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేస్తూ వృక్షార్చన పోస్టర్ ను పరిగి పట్టణంలో మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ పరిగి పూడూరు ఎంపీపీలు కరణం అరవింద్ రావు, మల్లేష్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, దేవనోనిగూడెం వెంకటయ్య, రాకంచెర్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ నరసింహ, మంచన్పల్లి సత్తయ్య, సేవ్య నాయక్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోమిన్ పేట మండల కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ ఆర్ టి ఏ డైరెక్టర్ గా ఎన్నికైన అయినా ఎర్రవల్లి.జఫర్

మోమిన్ పేట్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)



మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వారాల సిరాజొద్దీన్ ఆధ్వర్యం లో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు నర్సింలు ఎజాజ్ పటేల్ మహేందర్ చారి మల్లారెడ్డి సోమవారం రవి మహమ్మద్ హాజీ నందు శ్రీనివాస్ గౌడ్ సుభాష్ కృష్ణ శ్రీనివాస్ వెంకట్ అశోక్ నరసింహ రెడ్డి బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెంగోల్ మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన స్పీకర్

తాండూర్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి:-



వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చెంగోల్ మాజీ సర్పంచ్ మల్లేశ్వరి గౌడ్ అత్త గత వారం రోజుల క్రితం దేవదర్శక ఈవో శేఖర్ గౌడ్ తల్లి రాజమ్మ గౌడ్ మృతి చెందింది. ఆదివారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా తాండూర్ పట్టణం శ్రీ బావిగీ భద్రేశ్వర దేవాలయం ఈఓ శేఖర్ గౌడ్ తన స్నేహితుడు కావడంతో ఆ కుటుంబ సభ్యులతో కలిసి చిన్నప్పటి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణు గౌడ్, రాకేష్ గౌడ్ కుటుంబ సభ్యులు బంధువులు ఉన్నారు.

## గురుకుల పాఠశాల ముందు తల్లిదండ్రుల ధర్నా



ప్రజా జ్యోతి,బాన్సువాడ ఫిబ్రవరి 16.

బాన్సువాడ మండలం బోర్లం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ఆదివారం ఆందోళనకు దిగారు. మూడు రోజుల క్రితం విద్యార్థిని కిడ్నాప్ కలకలం రేపిన ఘటన విద్యార్థులకు రక్షణ లేకుండా పోతుందని ధర్నా నిర్వహించారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇంటికి తీసుకెళ్తామని సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. రక్షణ లేని చోట తమ పిల్లలను ఉంచమని వెల్లడించారు. సిబ్బంది తల్లిదండ్రులకు సముదాయించే ప్రయత్నం చేశారు. గురుకుల పాఠశాల పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోకపోవడం గమర్హం.

## నూతన గ్రంథాలయం ఏర్పాటుకు యువత కృషి చేయాలి



తాడ్వాయి ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి

తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామంలో గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యంలో (లైబ్రరీ) గ్రంథాలయం ఏర్పాటు కోసం సంఘ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా షేర్ బద్దం, మోహన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో యువతకు గ్రంథాలయం లైబ్రరీ చాలా అవసరమని యువతకు ఎగ్జామ్స్ కోచింగ్ సెంటర్ కు వెళ్లలేని పరిస్థితి ఉన్నవారికి గ్రామంలోనే గ్రంథాలయంలో చదువు కోవడానికి ప్రశాంతమైన వాతావరణం ఉంటుందని, అందుకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయి అని తెలియజేశారు, ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ లైబ్రరీ గ్రంథాలయం రేకుల షెడ్డు నిర్మాణం కొరకు స్థలం పరిశీలన చేస్తున్నామని గ్రామ పెద్దలు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు మరియు గ్రామ ప్రజలు యువజన సంఘాల సహకారాలతో నూతన గ్రంథాలయం ఏర్పాటు చేసుకోవడానికి కృషి చేస్తున్నామని, అలాగే ఇప్పటికి గ్రంథాలయం లైబ్రరీ ఏర్పాటు కోసం విరాళాలు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని, లైబ్రరీ గ్రంథాలయం నిర్మాణ స్థలం పరిశీలన అనంతరం విరలాలు, డోనర్స్ ద్వారా స్వీకరించి గ్రంథాలయం నిర్మించడానికి సంఘ సమావేశం నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో యువత గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మను దర్శించుకున్న ఎంపి

జగదేవపూర్: ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)



తెలంగాణ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని ఆదివారం రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కుటుంబ సమేతంగా కొండపోచమ్మ ను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. గర్భగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చన చేయించారు. ఆలయ అర్చకులు రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ దంపతులకు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ దంపతులకు అమ్మవారి సారే, ప్రసాదం అందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఏటా కొండపోచమ్మ అమ్మ వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కొమురెల్లి మల్లన్న దర్శించుకున్న అనంతరం కొండ పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకోవడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాడిపంటలు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారి మొక్కుకున్నట్టు తెలిపారు. కొండపోచమ్మ వారోత్సవాలు ఐదో వారం కావడంతో భక్తులు వేల సంఖ్యలో అమ్మ వారిని దర్శించుకొని నైవేద్యం సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మహేందర్ రెడ్డి, కనకయ్య, హరి, చిన్నా, సుధాకర్, లక్ష్మణ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండోతో శారీరక దృఢత్వం తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ సతీశ్ గౌడ్

సిద్దిపేట ప్రజాజ్యోతి :



తైక్వాండో నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆరోగ్యంగా ఉంటారని తెలంగాణ తైక్వాండో అసోసియేషన్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ సతీశ్ గౌడ్ అన్నారు. సిద్దిపేట ఐఎంఏ హల్ లో జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ నిర్వహించారు. పోటీల్లో 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ సతీశ్ గౌడ్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాసులు, వంగ దేవేందర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సతీశ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. ఆత్మరక్షణకు తైక్వాండో దోహదపడుతుందని అన్నారు. తైక్వాండో నేర్చుకోవడం వల్ల విద్య, ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాలో రిజర్వేషన్లు ఉంటాయని తెలిపారు. వంగ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి సిద్దిపేటకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బెల్ట్ ఎగ్జామినర్ గా మాస్టర్ శ్రీకాంత్ వ్యవహరించారు. కార్యక్రమంలో తైక్వాండో జిల్లా కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి చేయూత

రాయపోల్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :



దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ఇటీవల తోటి స్నేహితుడు మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు వారు రక్త సంబంధికులు కారు, ఒక్క ఊరు వారు కాదు, బంధువులు అంతకన్నా కాదు, కానీ తమతో కలిసి చదువుకున్న మిత్రుని కుటుంబం ఆపదలో ఉందని తెలుసుకొని, తలకొంత పోగేసుకొని ఆ కుటుంబానికి మేమున్నాం అని చాటి చెప్పారు. గుండెపోటుతో అకాల మరణం చెందిన స్నేహితుని కుటుంబానికి మిత్రులు అండగా నిలిచి, ఆ కుటుంబానికి మేమున్నాం అని భరోసా కల్పించారు. స్నేహితులంతా కలిసి 30 వేల ఆర్థిక సాయం చేయడంతో పాటు మృతుని పిల్లల పై చదువుల కోసం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ సిద్దిపేట లోని స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్ లో ఉంటూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించాడు. అనంతరం గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రయివేటు జాబ్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్నాడు. కాగా ఇటీవల గుండెపోటు తో అకాల మరణం పొందాడు. దింతో అతనితో కలిసి చదువుకున్న మిత్రులు అతని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకున్నారు. ఎస్ హెచ్ ఎమ్ వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందుకోని 30 వేల రూపాయలు సేకరించి ఆదివారం ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమం లో ఎస్ హెచ్ ఎమ్ పూర్వ విద్యార్థులు సదానందం, బాబు, రమేష్, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మోహన్ రావు ను పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే

రాయపోల్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి :



మండలం దొమ్మాట కు చెందిన మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గన్నమనేని మోహన్ రావు విద్యుత్ ప్రమాదానికి గురి కావడం పట్ల దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. దొమ్మాటలోని ఆయన స్వ గృహంలో మోహన్ రావు ను కలిసి పరామర్శించారు. జరిగిన సంఘటన ను అడిగి తెలుసుకున్నారు.పెద్ద గండం నుండి బయట పడ్డావని తెలిపారు.ధైర్యం గా ఉండాలని భరోసా ఇచ్చారు.. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రహీముద్దీన్ రాజేందర్ లింగం తదితరులు ఉన్నారు.

# ఫిబ్రవరి 23 గోదావరిఖనిలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**- ప్రజా సంఘం నాయకులు కీసరి ఎల్లం**

**చిన్నకోడూర్ ,ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):**



కార్మిక కర్షక ఐక్యత సాధించడం కోసం ఫిబ్రవరి 23న జరిగే. ఐఎఫ్టియు రాష్ట్ర జనరల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట ప్రజా సంఘం నాయకులు కీసరి ఎల్లం పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో అఖిలభారత కార్మిక సంఘాల సమైక్య కరపత్రంలో ఆదివారం విడుదల చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఆరు సంవత్సరాలుగా సింగరేణి బీడీ భవన నిర్మాణ రవాణా తదితర రంగాల్లో తన పనిని సమీక్షకుని నూతన కర్తవ్యాలను రచించుకున్న దిశగా జరుగుతున్న ఐఎఫ్టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని వారు కోరారు. కార్పోరేట్కరణ దోపిడీని ఎదిరించి కాంట్రాక్టు కార్మిక వ్యవస్థ ద్వారా కార్మిక హక్కులను అరెస్టు నిలువ దోపిడీకి పాల్పడడం పై ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక కర్షక విద్యార్థి మేధావులు ఐక్యత వర్ధిల్లాలి అన్నారు. అఖిలభారత కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర సదస్సుకు జిల్లాలోని కార్మికులందరూ కర్షకులు మేధావులు అందరూ పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ,స్వామి కార్మిక సంఘం నాయకులు సూరపల్లి నర్సింలు, మల్లేశం ,మధు షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన జేఏసీ

**- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి**

**హుస్నాబాద్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):**



కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ పూర్తి మద్దతు ప్రకటించింది. ఆదివారం. హుస్నాబాద్ పట్టణం లోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం లో జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతర కృషితో హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, కులగణన, బిసి లకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అంశాలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతు తెలిపాలని హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీని అభ్యర్థించిన అంశాన్ని చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ నియోజక వర్గం జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, ద్యాగల సారయ్య, జేఏసీ ప్రతినిధులు చెప్యాల ప్రకాష్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, గంపల శ్రీనివాస్, ఎదులాపురం తిరుపతి, ఉప్పుల కుమారస్వామి, నాంపల్లి సమ్మయ్య, బుర్ర పరుశరాములు గౌడ్, పెరుమాండ్ల నర్సాగౌడ్, మెతుకు కొమురయ్య, వేముల జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన సేవ కేంద్రం

**- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ వెల్లడి**

**హుస్నాబాద్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):**




తెలంగాణ ప్రభుత్వం గత ఏడాది నవంబర్ లో చేసినటువంటి సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వేలో వివిధ కారణాలవల్ల పాల్గొనని వారు ఆదివారం 16వ తేదీ నుండి 28వ తేదీ వరకు సమగ్ర వివరాలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం మరొకసారి అవకాశాన్ని కల్పించిందని పురపాలక కమిషనర్ తాటి మల్లికార్జున్ గౌడ్ తెలియజేశారు. మున్సిపాలిటీ ఆఫీసులో ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు చేయడమైనది దరఖాస్తుదారులు నేరుగా సేవా కేంద్రానికి వచ్చి వారి యొక్క వివరాలు నమోదు చేసుకోగలరని తెలిపారు. దరఖాస్తుదారులు నేరుగా http://seeepcsurvey.cgg.gov.in లింక్ ఓపెన్ చేసి దరఖాస్తు ఫారంను డౌన్లోడ్ చేసుకొని మున్సిపల్ ఆఫీసులో గల ప్రజాపాలన సేవ కేంద్రానికి వివరాలు నమోదు చేసుకోవడానికి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోపు రాగలరని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 040 -21111111 కు నేరుగా కాల్ చేసి సర్వే కోసం అభ్యర్థించవచ్చని దరఖాస్తుదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పరామర్శ

**చేర్యాల ప్రజాజ్యోతి :**



కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగారపు ఇందిర సోదరుడు కర్రోళ్ళ భాస్కర్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు.ఆదివారం చేర్యాల పట్టణం లో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు స్టేషన్ ఘన్పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# జర్నలిస్టులపై దాడులు అప్రజాస్వామికం

**- దాడికి పాల్పడినవారిని శిక్షించాలి**

**- టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

జర్నలిస్టులపై దాడులను ఉపేక్షించబోమని, జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టియుడబ్ల్యూజే (ఐజేయూ) డిమాండ్ చేసింది. ఆదివారం రోజున సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో సీనియర్ జర్నలిస్టు పరమేశ్వర్ పై జరిగిన దాడిని యూనియన్ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని ఒక ప్రకటనలో జిల్లా అధ్యక్షులు రంగాచారి స్పష్టం చేశారు. దాడి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసామని, ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తే చూస్తూ ఊరు కోబోమన్నారు. పరమేశ్వర్ పై జరిగిన దాడికి సంబంధించిన విషయంలో పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు నాయిని సంజీవరెడ్డి, రంగదాంపల్లి శ్రీను, ఇంద్ర శేఖర్ ,సాయి గౌడ్, శ్రీకాంత్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# చెంగోల్ మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన స్పీకర్



**తాండూర్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి:**

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చెంగోల్ మాజీ సర్పంచ్ మల్లేశ్వరి గౌడ్ అత్త శ్రీ బావికి భద్రేశ్వర దేవాలయం ఈవో శేఖర్ గౌడ్ తల్లి రాజమ్మ గౌడ్ మృతి చెందింది. ఆదివారం జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయం ఈఓ శేఖర్ గౌడ్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇద్దరు చిన్న నాటి స్నేహితుడు కావడంతో ఆ కుటుంబ సభ్యులతో కలిసి చిన్నప్పటి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణు గౌడ్, రాకేష్ గౌడ్ కుటుంబ సభ్యులు బంధువులు ఉన్నారు.

# అంత్యక్రియలో పాల్గొన్న దిశ కమిటీ సభ్యులు బిజెపి నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు.



**ధారూర్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని నాగసమందర్ గ్రామ బిజెపి పార్టీ నాయకులు వడ్డే శ్రీనివాస్.వడ్డే ఎల్లప్ప ల తండ్రి ఆదివారం తెల్లవారు జామున మరణించిన విషయం తెలుసుకొని అంత్యక్రియలలో పాల్గొన్న దిశ కమిటీ సభ్యులు బిజెపి నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆయన వెంట బిజెపి నాయకులు ఉన్నారు.

## పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న మండల మాజీ అధ్యక్షులు బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి.



ధారూర్ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి చెందిన బిఅర్ఎస్ పార్టీ మండల యువజన విభాగం ఉపాధ్యక్షులు తంగేడి పల్లి రమేష్ యాదవ్ కుమార్తె కుమారుడి పుట్టు పంచల కార్యక్రమానికి హాజరైన మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కే.వేణుగోపాల్ రెడ్డి. మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంతోష్ కుమార్. మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు జైపాల్ రెడ్డి. సీనియర్ నాయకులు శివకుమార్. శ్రీనివాస్. అంజి వంశీకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ కు ఢీకొని వ్యక్తి మృతి



కంగ్టి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)

ద్విచక్ర వాహనంతో డివైడర్ను ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై విజయ్ కుమార్ తెలిపిన కథనం మేరకు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా దెగ్లుర్ తాలూకా పరిధిలోని భూతం హిప్పర్ గా గ్రామానికి చెందిన అశోక్ పాటిల్ (58) కంగ్టి మండలంలోని తుర్క వాడగామాలో బంధువుల నిశ్చితార్థం కార్యక్రమానికి తన ద్విచక్రం వాహనంపై వచ్చాడు. మధ్యాహ్నం తిరిగి తన స్వగ్రామానికి వెళ్లే క్రమంలో కంగ్టి లో డివైడర్ను ఢీకొని అక్కడికక్కడికే మృతి చెందడం జరిగిందని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మృతునికి ముగ్గురు కూతుళ్లు ఒక కొడుకు ఉన్నారని అన్నారు. పోస్టుమార్టం నిమిత్తం నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. మృతుడి బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నూతన ఆదాబ్ రెస్టారెంట్ ను సందర్శించిన స్పీకర్

చేవెళ్ల ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):




చేవెళ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదాబ్ రెస్టారెంట్ ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కస్టమర్లకు నాణ్యమైన ఆహారం అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. రెస్టారెంట్ నిర్వాహకులు ఎండి హజార్ ముస్తఫాలు స్పీకర్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, న్యాయవాది రామకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫయాజ్, ఆనంద్, ఖాదర్, సాయి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలి

చేర్యాల(కొమురవెల్లి) ప్రజాజ్యోతి :

శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ ఆదివారం సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను పార్కింగ్ ప్రదేశాలను, శీఘ్ర దర్శనం, వీఐపీ దర్శనం, సాధారణ దర్శన ప్రదేశాలను, టెంపుల్ ఆవరణను పరిశీలించారు. అధికారులకు, సిబ్బందికి, కమ్యూనికేషన్స్ సెట్ ద్వారా బందోబస్తు పర్యవేక్షణ చేస్తూ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ ఐదవ ఆదివారం సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు 170 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాల ద్వారా కొమురవెల్లి పోలీస్ స్టేషన్ లో నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ప్రశాంతంగా దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.



భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. లేదంటే నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఎస్ఐ రాజు, మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం - రవీందర్ యాదవ్

**- సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని కార్యకర్తలకు పిలుపు**

**- అన్ని డివిజన్ లల్లో పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరాలు, అన్నదానం**

**- కార్యక్రమాలను విజయవంతం చేయాలని రవీందర్ యాదవ్ విజ్ఞప్తి**

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి):

భారాస అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈనెల 17న కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో ఇతరులకు సహాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని రవీందర్ యాదవ్ కోరారు. సామాజిక సేవాకార్యక్రమాల్లో పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని చాటాలని తెలిపారు. పార్టీ శ్రేణులు ఎవరికి తోచిన విధంగావారు ఇతరులకు సహాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ, అన్నదానం వంటి



సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆలయాలు, చర్చిలు, మసీదులు, గురుద్వారాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించాలన్నారు. వృక్షార్చన పేరుతో ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటే భారీ కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరు పాల్గొనాలని రవీందర్ యాదవ్ కోరారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధ్యమైందని, పదేళ్ల కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అందరికి తెలిసిందేనన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస విజయం తథ్యం అన్నారు. మరోసారి కేసీఆర్ అధికారంలోకి రాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా కొనగట్టు ఆలయ వార్షికోత్సవం





**- స్వామికి ప్రత్యేక పూజలు చేసి హెూమంలో పాల్గొన్న భక్తులు**

**- భక్తులతో కిటకిటలాడిన కొనగట్టు క్షేత్రం**

చేవెళ్ల ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):

చేవెళ్ల పట్టణంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ధర్మకర్త సభ్యులు సున్నపు వసంతం ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. 3 రోజుల పాటు కొనసాగే ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయ మానంగా అలంకరించారు. వార్షికోత్సవ సందర్భంగా స్వామివారిని ఆలయ అర్చకులు సురేష్ పంతులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారు జామునుంచే శ్రీ భ్రమరాంభ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి మూల విరాట్ కు నవగ్రహ, మహా రుద్రాభిషేకము సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు, అర్చనలు విశేషమైన పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్వహించిన యజ్ఞ హెూమంలో భక్తులు పాల్గొన్నారు. అలాగే భక్తులకి అన్నధాన కార్యక్రమాన్ని మందమూల ఆనంద్ కుటుంబ సభ్యులు సమకూర్చారు. ఆలయ వార్షికోత్సవంలో వివిధ గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంబరంగా సర్వోత్సవ వేడుకలు





- నాటి మధుర జ్ఞాపకాలను పంచుకున్న స్నేహితులు
- విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించిన పూర్వ విద్యార్థులు

చేవెళ్ల ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి): చేవెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలు ఆదివారం సంబరంగా జరిగాయి. చేవెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1955-2025 వరకు 70 సంవత్సరాలలో అడుగుపెడుతున్న తరుణంలో 1955 నుంచి 2005 వరకు చదివిన పూర్వ విద్యార్థులు సర్వోత్సవ వేడుకలను నిర్వహించారు. 50 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు అంతా కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థుల ఆనందాలకు అవధుల్లేకుండా పోయాయి. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ వేడుకలో హాజరై అలనాటి మధుర జ్ఞాపకాలను తోటి స్నేహితులతో పులకించి పోయారు. అలాగే పాఠశాలలో అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అలాగే ఒకరికి ఒకరు పరిచయం అవుతూ వారు స్థిరబడ వృత్తులను తెలుపుతూ ఆనందంగా గడిపారు. విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులతో ఉన్న సంబంధాలను పాఠశాల స్థితిగతులను ఒకరికొకరు పంచుకున్నారు. అలాగే పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. 50 సంవత్సరాల పండుగను పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులతో సంతోషంగా ఘనంగా జరుపు కున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను వారి ఆశయాల వైపు నడిపించాలి

- ఆక్స్ ఫర్డ్ స్కూల్ వార్షిక స్పోర్ట్స్ మీట్లో మణికొండ వేదకుమార్ పిలుపు

ముషీరాబాద్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి) : ప్రతి విద్యార్థి నాడిని అర్థం చేసుకొని వారి ఆశయాల వైపు వారి నడిపించాల్సిన అవసరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని పాఠశాల ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ వ్యవస్థాపకుడు, చీఫ్ పాట్రన్ మణికొండ వేదకుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆక్స్ ఫర్డ్ గ్రామర్ వార్షిక స్పోర్ట్స్ మీట్ లో అయన పాల్గొని ప్రసంగించారు. మైఖేల్ ఆశిష్ వ్యాఖ్యాతగా వ్యవహరించి జ్యోతి వెలిగించి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు శక్తి, ఉత్సాహం, టీమ్ వర్క్ ప్రదర్శించారు. జయలక్ష్మి కొరియోగ్రఫీ చేసిన అద్భుతమైన స్వాగత నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్య అతిథి అంజలి రజ్దాన్ ఎన్ఈపీ-2020 గురించి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహితుల్లా ఉండాలని, వారి చదువులో, ఎదుగుదలలో చురుకుగా పాల్గొనాలని ఆమె ప్రోత్సహించారు. కొత్త తరం-జెన్ జెడ్, జెన్ ఆల్ఫా-బోధన లో వినూత్న విధానాలు అవసరమని ఆమె పేర్కొన్నారు.



అనంతరం నర్సరీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ ఓజీఎస్ జూనియర్స్‌ను తీర్చిదిద్దడంలో వారి వెనుక ఉన్న దార్శనికురాలు ప్రార్థనా మణికొండకు ప్రత్యేక ప్రశంస లభించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అపారమైన సహకారం అందించినందుకు కరస్పాండెంట్ ప్రభాకర్ ను కూడా ప్రశంసించారు. డీన్ రామాంజుల, ఓజీఎస్(ఓజీఎస్) జూనియర్స్ ప్రిన్సిపాల్ ఫాతిమా, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ రేఖారావు, ఎస్ఎస్సీ అధ్యాపకురాలు రాజశ్రీ దాగా పాల్గొని ప్రశంగించారు.

# జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకుందాం

- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి.

నర్వ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జయంతి వేడుకలను నర్వ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకుందామని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వి మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇట్టి జన్మదిన వేడుకలను నిర్వహించేందుకు మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు నర్వ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉదయం 10 గంటలకు కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ లు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. కాబట్టి నర్వ మండల సొసైటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మండల నాయకులు, వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



## రానున్న అసెంబ్లీ ఎన్నికలలో 2028 బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి
- సన్మానిస్తున్న బాకారం గ్రామం బిఆర్ఎస్ నాయకులు



మొయినాబాద్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ) ఇటీవల మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా, మొయినాబాద్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా, కేతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దారెడ్డి వెంకట్ రెడ్డి,నియామక పత్రం అందజేశారు, అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన, బాకారం బిఆర్ఎస్ నాయకులు, కొంతం నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా దారెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు, రానున్న అసెంబ్లీ ఎన్నికలలో 2028 బిఆర్ఎస్ పార్టీ విజయకేతం ఎగరవేస్తుందని, వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే అని తెలిపారు, శుభాకాంక్షలు తెలియజేసిన వారు బాకారం మాజీ సర్పంచ్ సుధాకర్ యాదవ్, మాజీ వర్డ్ సభ్యులు కొత్తపల్లి తిరుపతి రెడ్డి, బాకారం గ్రామం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొంతం నాగేశ్వర్ రెడ్డి,శ్రీకాంత్, మహేందర్, శ్రీశైలం గౌడ్, తదితర గ్రామస్తులు ఉన్నారు,

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన శుభాకాంక్షలు

- చేవెళ్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కొంతం నాగేశ్వర్ రెడ్డి



మొయినాబాద్ ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి ) మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కొంతం నాగేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రం, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన శుభాకాంక్షలు, తెలిపిన కొంతం నాగేశ్వర్ రెడ్డి, ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే, మనసున్న మహా నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ప్రదాత, బంగారు తెలంగాణ నిర్మాత, జన హృదయ నేత, తెలంగాణ జాతి పిత, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కొంతం నాగేశ్వర్ రెడ్డి,

# తెలంగాణ బాపు కేసీఆర్ పుట్టిన రోజు...!

-మొదటిపేజీ తరువాయి

రహదారిని దిగ్బంధిస్తే తెలంగాణ ఉద్యమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతుంది. అంతేగాక ఆ రహదారి వెంట ఉన్న గ్రామాల, పట్టణాల ప్రజలందరూ ఉద్యమంలోకి వస్తారు. 2006 డిసెంబర్ 29న చేపట్టిన ఈ పోరుబాట అటు ప్రజలకు, ఇటు ఉద్యమానికి నూతనోత్తేజాన్ని ఇచ్చింది.

**రాజకీయ వ్యూహాలు హైదరాబాద్ కేంద్రంగా...!**

రాజకీయ వ్యూహాలు పన్నటంలో కేసీఆర్ తో పాటు తర్వాతే ఎవరైనా..! ఆలోచనలను అంచనా వేయటం ఎవరివల్లా సాధ్యం కాదు. వేసే ప్రతి అడుగూ విజయ తీరానికి బాటలు వేసింది. ఎన్నో పోరాట రూపాల ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని ఉరుకులు, పరుగులు పెట్టించిన కేసిఆర్ ఇందిరాపార్క్ దగ్గర 2008 జులై 2న ధర్నాకు యావత్ తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. 610 జీవో అమలు కోసం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన ధర్నా ఇది. ఉద్యోగుల సమస్యల పట్ల ఎంతో అవగాహన ఉన్న కేసిఆర్ ఉద్యమంలోకి వారందరినీ భాగస్వాములను చేసిన సందర్భం చాలా గొప్పది.ఇది ఎంత విజయవంతమైందంటే కేంద్ర ప్రభుత్వంతో పాటు సమైక్య పాలకులకు వణుకు పుట్టించింది.

**ధర్నా అంటే ప్రభుత్వాలు దర్నా అనే స్థితికి..!**

కేసీఆర్ తో పాటు ఉద్యమాన్ని ఉరుకులు పరుగులతో తీసుకెళ్లగలిగారు.సమైక్య పాలనలో అనాథగా మారిన తెలంగాణకు అమ్మప్రేమ అందించాలన్న మానవీయ ఆలోచనల్లోంచి ఆకృతిదాల్చినదే తెలంగాణ తల్లి. ఉమ్మడి పాలనలో ఉనికిని గుర్తించని తెలంగాణకు స్పష్టమైన రూపురేఖలను ఇచ్చి జనం మనస్సుల్లో ఉన్నత స్థానం కల్పించారు కేసీఆర్. ఆత్మగౌరవ నినాదంతో చేపట్టిన తెలంగాణ ఉద్యమం ఉధృతం



చేయటానికి ఎంచుకున్న ఎత్తుగడే అని చెప్పవచ్చు.

**శాంతి భద్రతలకు విఘాతం కాకుండా....!**

ఉద్యమమంటే చేపట్టిన చోటే వండుకుంటాం, వండు కుంటం వంట వార్పు అన్న రీతిలో 2006లో రాజీవ్ రహదారి దిగ్బంధం చేశారు. ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కల్పించకుండా, ఉద్యమం పట్ల ఎవరికైనా సానుభూతి పుట్టేలా పోరాటాలు నడిపించడంలో ఎక్కడికక్కడ ఉద్యమకారు లంతా వంటలు వండుకుని తింటూ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు జలక్ ఇచ్చారు. స్థాయిబేధం లేకుండా నాటి రాజకీయ ప్రముఖులంతా కేసీఆర్ తో సహ రోడ్లపైనే భోజనాలు చేశారు.

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఎజెండాగా....!

తెలంగాణ రాష్ట్ర సమితిని 2001 ఏప్రిల్ 27న చంద్రశేఖర రావు హైదరాబాద్ లో ప్రారంభించారు. ప్రథమ వార్షికోత్సవాలను నల్లగొండలో 2002 ఏప్రిల్ 26న నిర్వహించినరు.

ఉద్యమంలో నే జన్మదిన వేడుకలు..!

అహర్నిశలు పోరాడి తొలిసారి 2007 జూలై 24 న తన పుట్టిన రోజు వేడుకలను అందరి సమక్షంలో జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పుట్టిన రోజు సంబురం జరుపుకున్న సందర్భం,

తెలంగాణ సాధనకు కేసిఆర్ చేయని పోరాటం లేదు. ఏ పోరాట రూపం చూసినా సుదీర్ఘ అనుభవం కండ్లకు కదుతుంది. సిద్దిపేట నుంచి వరంగల్ వరకు ఉద్యమ పోరు లో చురుకైన పాత్ర వహించారు.తెలంగాణ రాష్ట్ర సమితి ప్రారంభించిన రెండేండ్ల తర్వాత కేసీఆర్ తో పాటు సైకిల్ యాత్రకు పిలుపు నిచ్చారు. దారి పొడవు నా ప్రజలతో తెలంగాణ అవసరాన్ని చెప్తూ యాత్ర విజయవంతంగా సాగింది.

ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లటం కోసం...!

అంత ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ విషయం బాగా తెలిసిన కేసిఆర్ అందుకే ఉద్యమకారులకు నిరంతరం ఏదో ఒక యాక్టివిటీ కల్పిస్తూ వచ్చారు. ఓ వైపు సమైక్య పాలకుల ఎత్తుగడలతో, ధనబలం, అధికారంతో, రాజకీయ పలుకుబడితో తెలంగాణను అద్దుకుంటుంటే,ఉద్యమకారుల్లో భయాన్ని పోగొట్టి, వారిలో చైతన్యాన్ని నింపేందుకు జాగరణ సేనను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అవసరమైతే దేనికైనా సిద్ధమన్న సంకేతాన్ని పాలకులకు పిలుపునిచారు. అనడంలో అతిశయోక్తి లేదు 2005లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

**అధికారంలోకి వచ్చాక..!**

ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. అయితే అవన్నీ ఓట్ల కోసం ఆలోచించి చేసినవి కావు. ఓ వైపు ఉద్యమాన్ని నడిపిస్తూనే అణగారిన వర్గాల గురించి విస్తృత అధ్యయనం చేశారు. 2003 అక్టోబర్ 17న ఉద్యమంలో భాగంగానే దళిత్ ఎంపవర్‌మెంట్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. పేదరిక నిర్మూలనకు ఏం చేయాలో నాడే ఓ నిర్ణయానికొచ్చారు అణగారిన వర్గాల స్వావలంబనకు అంకురార్పణ అప్పుడే జరిగింది. దళితబంధు ఆలోచన ఆనాటిదే..!

**యావత్తు తెలంగాణ కోసం..!**

ఉద్యమిస్తున్న కాలం.తో పాటు తన వంతు సహాయం చేపట్టిన మహోత్తర పోరాటంలో సమస్త వర్గాలకు పలికిన ఆహ్వానం. ఈ సందర్భంగా గుండె గుండెన గులాబీ జెండా నిండాలన్న నినాదన్ని ఇచ్చిన కేసిఆర్ పిలుపుకు సంకేతం అని విశ్లేషకులు మేధావులు, అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే విషయం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ అయితే, తెలంగాణ ప్రాణం పోసింది కేసీఆర్ అని మేధావి వర్గం భావిస్తుంది. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వాలు మారిన తెలంగాణ మాత్రం సస్యశ్యామలంగా, సుందరంగా ఉండాలని కోరుకుంటూ..! ప్రతి ఏటా ఇలాంటి పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని ఆశిద్దాం..!

# పవిత్ర ఖురాన్ ప్రపంచానికి మార్గదర్శనం

-మొదటిపేజీ తరువాయి

మనిషి నడవడిక ఎలా ఉండాలి అన్నది కురాన్ లో పొందపరచి ఉందని,ఇస్లాం ధర్మంలో ఖురాన్ ను అనుసరించి ముందుకు సాగిన వారు అల్లా కృపతో అన్నిరంగాలలో రాణిస్తున్నారని అన్నారు. తమ పిల్లలను మదర్సాలలో చేర్పించి ఖురాన్ కంఠస్థం చేపించి హాఫీజ్ లుగా,అలీమ్ లుగా ఎదిగే విధంగా చేయాలని,మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో అల్లాను ప్రార్థించి ముందుకు సాగినట్లయితే స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని అల్లా ఈ భూమి మీద ఉన్న ప్రాణకోటి కంటే మానవుడిని అష్రాఫుల్ మౌమిన్గా పుట్టించాడని అన్నారు.పశు పక్షాదులకు ఒక జీవన విధానం ఇస్తే మానవుడికి మేధస్సుతోపాటు సమాజంలో నడవడిక ఎలా ఉండాలన్న ఆలోచనతో మనిషిని పుట్టించాడని అన్నారు.మదరసా ఇస్లామియా ఫజల్ ఉలూమ్ స్థాపించి 30 సం. పూర్తి చేసుకుని వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయమని ఇప్పటివరకు 86 మంది హాఫిజ్లను తీర్చిదిద్దిందని మరో ఇద్దరూ అలీం కోర్సు పరీక్షలు రాశారని అన్నారు.ఈ పాఠశాలలో చదివిన పిల్లలందరు సమసమాజ స్థాపన కోసం ఇస్లాం ధర్మ పరిరక్షణ కోసం,తద్వారా వీరి కోసం శ్రమపడిన ప్రతి ఒక్కరికి అల్లా కృప ఉంటుందని,ప్రధానంగా వీరి తల్లిదండ్రులకు స్వర్గలోక ప్రాప్తి కలగడానికి హాఫీజ్ లు బాటలు వేస్తారని అన్నారు.ఈ పాఠశాల స్థాపించిన ఫౌండర్ సభ్యులను పేరుపేరునా గుర్తుచేస్తూ వారి సేవలను కొనియాడుతూ వారి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసి,ప్రస్తుతం పాఠశాలను నడిపిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ అరబ్బీ పాఠశాలను మరింత అభివృద్ధి చేసే విధంగా కమిటీ ముందుకు సాగాలని అందుకు అల్లా పూర్తి మద్దతు ఉండాలని ప్రార్థించి,ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఖురాన్ కంఠస్థం చేసిన హాఫీజ్ లను అభినందించారు.పాఠశాల వార్షికోత్సవం అబ్దుల్లా ఖాన్ అధ్యక్షతన,పాఠశాల ప్రధాన కార్యదర్శి సయ్యద్



రఫీయుద్దీన్ పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముసారత్ కమిటీ ఉపాధ్యక్షుడు షేక్ యాఖుబ్ బావజీర్, కమిటీ సభ్యులు అబ్దుల్ అలీమ్,ముస్తాఖ్ అహ్మద్,ఇస్మాయిల్ ఖాన్,మొహమ్మద్ ఖాజా, తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.